వసం--మిత్రమా! నీవును నీలాటి మణులు వేనవేలు సంపాదింపఁగలవాఁడవు. దానికై నీమనస్సునింత యాయాసపెట్టికొనకుము.

కృష్ణ--ఆయాసమేమియు లేదు. విశేషించి సంతోషముగా నేయున్నది.

వసం--ఎందుచేత?

కృష్ణ--అమ్మణి నడుగుటకుంబోయి నేను జూడఁగలిగినదానినిఁ జూచుటచేత.

వసం--ఏమీ సత్రాజిత్తునకు మణితోఁగూడఁ గుమారీమణి గూడనున్నదా యేమి?

కృష్ణ--వసంతకా! నీయూహ యుక్తముగా నేయున్నది. నీకిది యెవ్వరైనఁ జెప్పిరా?

వసం--ఎవ్వరేల? నీముఖమే చెప్పుచున్నది.

కృష్ణ--ఏమని.?

వసం--నేఁడు దేవిగారైన రుక్మిణి తప్పక కోపగృహమును బ్రవేశించునని.

కృష్ణ--దురాత్ముఁడా! నీవుపోయి నిష్కారణముగా దేవికి నాపై ననుమానము గలిగించెదవుసుమీ!

వసం--పదారువేల గొల్లయిల్లాండ్రు నీయంతికము నిన్ను సేవించుచుండినను నస్ఖలిత బ్రహ్మచారివని లోకప్రఖ్యాతి వహించిన నీపై దేవిగారిదగ్గఱ నెన్ని కొండెములు చెప్పిన నేమి ప్రయోజనము? కాని యాసత్రాజిత్కుమారీమణి నీకెక్కడ నెట్లుగ పడెనది?

కృష్ణ--వయస్యా! వినుము. నిన్నటి సాయంసమయమున మణినడుగుటకై సత్రాజిత్తు నింటికేఁగి పలికించుచుండఁగా నందందు నైందవశిలాజాల సంఘటితంబులై సొగసుదాఱు నఫకళీములగు కలశాతిథి త్రికలచే నొప్పారుచు నశ్రాంకశశప్రభా భాసమానమైన యాతని సౌధాగ్రంబునందలి చతుశ్శాలాప్రాంగణ ప్రదేశంబున బంగారు సుగంధ ప్రసూనగంధసార సంబంధంబుచేఁ బుష్పంధయంబుల కోగిరమ్ముగ నొప్పుచున్న ఘనధమ్మిల్లబంధంబు గంధవాహంబున సార్థకంబుగఁ బ్రోది సేయుచుఁ గాలవెల్లి నెగడుచున్న యల్లికలుములయిల్లాలిలీలఁ దెల్లదామరగద్దియపైఁ గొలువు దీర్చిన యలపలుకుల వెలందివలెను, వెండికొండ నెత్తంబుల విహరించు నలముంచుఁగొండరాచూలి చెలువున నైన్యావిహార లాలసయగుచునుండి బంగారపు టసంటి మొకలోని నడిమిలేతిమువ్వయందలి వన్నియం బుక్కిలించి యుమియుచున్న తన మృణ్వంపు టంగకంబుల కాంతి తనరతనాల నగల జిగివెల్లువలతోడం గలిసి యాకసంబున కకాలంబున నింద్రచాపలాభంబు గలిగించుచుండిన

యొక్క కాంతారత్నంబు వినయంబుకోడి విద్యుత్తీఁగవలె వ్యాంపుఁ గత్తియుకోఁ
గలిసి యేమేమో మంతనములాడుచున్న దాని, వెండియు

సీ॥ అజుని సృష్టికినెల్ల • నవతంసకంబుగాఁ
దార్కాణ మొనరింపఁ • దగినదానిఁ
ద్రిజగతీలావణ్య • దీప్తిరాశియనంగ
నభిరామ విగ్రహ • మైనదాని
అసమశాణునిపేరి • యైంద్రజాలికుచేతి
మంత్రపింఛమనంగ • మలయుదానిఁ
గవివాక్కులకుఁజిత్ర • కారుకుంచియకేని
వలఁతియైమించు చె • ల్వంబుదాని
గీ॥ విమల శృంగారరస సము • ద్రమునఁబుట్టు
నగ్రమాణిక్యమని చెప్ప • నైనదానిఁ
జూడఁజూడ నొక్కొక వింత • సోయగమున
నలరునిమువాలుగంటిఁ గ • న్నారగంటి॥

వసం--ఈమెయేనా సత్రాజిత్తుని కుమారి?

కృష్ణు--మఱియింకెవ్వరు?

వసం--తిరిగి యేదో నానెత్తిమీఁదికిఁ దేనే తెచ్చితివి. నేనేకర్మ మెఱుఁగకున్నను నీలాటి కార్యముల కన్నిఁటికి నీకు నేనే తోడ్పడుచున్నానని రుక్మిణి యిదివఱకే నాకొంప త్రవ్వుచున్నది. ఆమె యనుమానమునకుఁ దగినట్లా బానిసకూఁతురు మదనిక యెజ్జతేలువలెఁ జాటుచాటున నాపై రుక్మిణితోఁ గొండెములు చెప్పుచుండును. ఇట్లుండఁగాఁ దిరిగి యిక్కాంత యెక్కడనుండియో నా ప్రాణమునకై దాఁపరించినది. అయినను నీవుగూడ మెచ్చికొనుట కామె యెట్లుండునో చెప్పుము.

కృష్ణు--మిత్రమా! ఆమె యిట్లుండునని పోల్చి యెట్లు చెప్పవచ్చు? చూడు,

గీ॥ తుల్యగుణ ధర్మవస్తుల • తోడఁబోల్చి
వర్ణ్యమిట్లుండునని చెప్ప • వచ్చుఁగాని

పడఁతిఁతోఁబోల్ప సృష్టిఁ బ్రపంచమందు
సదృశమేదియు లేనిచో శక్యమగునె?॥

వసం--అవును నేనుఁ బ్రపంచమంతయుఁ జెదకుచున్నానుగాని నాభార్య కాయకంటితోఁ బోల్పఁదగినవస్తువు నాకెచ్చటను నగపడినదికాదు. తెల్లగ నుండుటంబట్టియు నీరోడుటంబట్టియుఁ బొరలుతీసిన నీరుల్లిగడ్డ సమానమగునేమోయని తలంచినను నాభార్య కాయకంటియందున్న చపలస్వభావము దానియందు లేకుండుటచేత నుపమ సరిగాఁగుదిరినదికాదు. అట్లే సృష్టియందొక్కొకచోట నెక్కడను బోలికలులేని యాశ్చర్యపువస్తువులు గనంబడుచుండును.

కృష్ణ--మిత్రమా! అక్కాంతామణిని సృష్టించిన యాసృష్టికర్తకే దాని సౌందర్యం బాశ్చర్యకరమై యుండనోపునని నేనిట్లు దలంచెదను.

వసం--ఎట్లు?

కృష్ణ--మ॥ తననిర్మాణకళావిలాసమునకాత్మన్ మెచ్చుచున్ ధాత క
లికిని తెప్పార్పకచూచుటన్ మిగులదాఁకెన్ దృష్టిదోషంబు దా
ననెకన్నుల్ చపలంబులై చనియె సన్నంబయ్యె మధ్యంబు నా
తనపోకుండఁ బడంతికిన్ గమనమాంద్యంబున్ దటస్థించెఁగా॥

వసం--ఓహో! యిందనుక వికృతాంగియైన యాయంగననా నీవు వర్ణించుచున్నది?

కృష్ణ--మూర్ఖుఁడా! నయనంబులయందలి చాంచల్యంబును, నడుమునందలి కార్శ్యంబును నడలయందలి మాంద్యంబును సుందరీమణులకు సహజాలంకారములుఁగదా!

వసం--అలాగైన లంకగుమ్మడికాయవలెనున్న యీలంబోదరమును నాకు సహజాలంకారమేయైనది. కాని నావలెఁబరిపూర్ణానందుఁడైన యాబ్రహ్మ నిక్కాంతనింత నక్కఁగా నెట్లుసృష్టింపఁగలుగు? ఆమెను సృష్టించినది నీవంటి రసికశిఖామణి యయ్యెనో కానోపు.

కృష్ణ--అవునేమోకాని,

మ॥ భువనానందకరున్ గళానిధిని నే పుణ్యుండు సృష్టించెనో
ప్రవరామోదవిలాసమాకమలమే భవ్యుండు నిర్మించెనో
చివురుంబోఁడిముఖంబుఁగూడ నతఁడే సృష్టించెనే కాని, యీ
నవలావణ్యసుధాప్తి లేశమయినన్ రాలేద యారెంటికిన్॥

వసం--మొత్తముమీఁద నీవుచెప్పినదంతయుఁ దావలచినది రంభఁ దామునిఁగినది గంగయను సామెతకు సరిపోవుచున్నది.

కృష్ణు--ఎందుచేత?

వసం--ఆకాంతామణిమీఁది ప్రేమచే నమ్మతినిభమై చంద్రునే పోస్తుగాఁ దీసివేయుటచేత.

కృష్ణు--స్పష్టముగాఁ దారతమ్యము కనుపడుచునేయున్నది; చూడు

గీ॥ కళలలో హెచ్చుతగ్గులు గాంచఁబడవు
మధ్యమున నల్లనగు పుట్టుమచ్చ లేదు
రాహుదంష్ట్రావిషాంకచేఁ గ్రాఁగి లేదు
బోటినెమ్మోమునకు విధుం డెట్లు సాటి॥

వసం--ఓహో! నీవా చెలిం జూచినప్పటినుండి ప్రపంచమందలి సుందరవస్తువుల నన్నిఁటిని నిరసించుచున్నావు. ఇంక దేవియైన రుక్మిణి యీయామె దాసి యామె దాసులకైన వలసినదేనా?

కృష్ణు--మూఢుఁడా!

గీ॥ కన్నియ యగ్రోత్తమైక దాసిగాఁ జనుత
పట్టపుదేవి రుక్మిణి నౌదలఁగలనె?
పద్మినీసౌగమంబు దాఁ బడయుమనవి
యినుఁడు ఛాయాసతికిఁ బొసఁగించునె? వయస్య!॥

నేను దేవిమీఁద నట్టి యపరాధమును చేయఁగలనా?

వసం--అపరాధముకాక మరి యిదియేమిటి?

కృష్ణు--ఓయి బాంధవుఁడా! లోకోత్తర సుందరవస్తువులు సర్వధా పరస్పరసాదృశ్యములు గావా?

వసం--అసువస్తువులఁ దాము లోకోత్తరములని యెంచుట మూఢత్వప్రలాపము కాదా.

కృష్ణు--మిత్రమా! నీవు నామాటనపేక్షించుచున్నావు. నేను సామ్రాజ్యలక్ష్మియౌ సంపదగల యాలీలావతీ వనితారత్నంబు నేను నీకుఁ స్పష్టముగా వర్ణింపలేకపోయినందులకుఁ జింతించుచున్నాను. చూడు

సీ॥ కలువరాయనికి వంకలుదిద్దు సిద్ధాంతుఁ
గళల నెమ్మోము చక్కఁదనంబు

అరవిచ్చు మొగలిఱేకుంవ్రేళ్ల నలరారు
వలిపెంపు బంతి సంపెంగల బెడంగు
కలికి చిత్తడి యుకెంపు నెలుగుల నుల్లసమాడు
తులలేని బెళ్కుచూపుల హొరంగు
పలచనై కావిసన్నలంమ్ము నెలమావి
చిగురాకుమోవి సోయగపుమెలపు

గీ॥ పదియునార్వన్నె బంగారువన్నెకన్న
మిసమిసని మేనిసిరి యెసగదలంప
సింగారమౌ యాడుమెట్టు దోడువలయు
నంతయందదె తూచినట్లున్నదంచు॥

వసం--మిత్రమా! నాకుఁ బెండ్లియాడఁగాని వైరాగ్యమున నిలుపఁజాలవు. సంతోష
మున మునుగా నిలిచితిని.

కృష్ణు--సఖా యొకటి చెప్పెదను.

వసం--వినుచున్నాను.

కృష్ణు--మిసమిస స్మేరములై, సవిభ్రమములై, సానురాగంబులై
విరలస్నిగ్ధములై విలాసకములై, క్రీడాభిరామంబులై
తిరిగాడు లోలములౌ కటాక్షముల నన్నైనన్ మనంబుకై నేయు నే
పురుషుండైనఁ గృతార్థుఁడౌ దెలుగంఁ జగంబునన్ ధన్యుండగున్

వసం--అల్లాగైన నవాపాటు ధన్యుఁడవైతివా?

కృష్ణు--వయస్యా! నేనిట్లని యెట్లు చెప్పఁగలను? ఈవిషయమున విధ్యవిధ్యైన
మాసఖి ప్రకారముగా కార్యమును నిర్వహింపుము?

వసం--వయస్యా! చింతింపకుము; లోకమోహన సౌందర్యశాలివైన నీకు నవరూపవతి
యైన యా కన్నియ యందుఁ గన్నె చేఁ గామవశ్యుని సమ్మోహన విద్యయంతయు
నిక్కముగా వృథయనియే నెంచెదను. ఇంతకు నక్కాంత నీవెక్కడ
చూచితివో చెప్పవా?

కృష్ణు--మిత్రమా! చూడవేమి?

కం॥ కలువలమై వెదఁజల్లిన
చెలువున, జాబిల్లి లేక ౘిక్కని తెలి వె
న్నెల రసముం జిలికినక్రియ
పొలఁతుక నను ముంచె నిద్దంపుఁ జూపులఁ గోన్॥

వెండియు నాయంగన నన్నుఁ జూచినభంగిఁ దలంచుచు నాయంతరంగ మూఱక నాసలకుఁ దావిచ్చుచున్నది.

వసం--నీచిత్తమెప్పుడు వ్యర్థమైన యాశలను వహింపదు కాని యామె నిన్నెట్లు చూచినదో చెప్పుము.

కృష్ణు--సావధానముగా వినుము.

మ॥ తొలుతన్ నన్గనుఱెప్పలార్పక కనన్ దోడ్తోడ లేసిగ్గునన్
దలకొంచెంబుగవంచి కేలఁగొటవ్రేల్దాఁకింపుచున్ బ్రక్కను
న్న లతాగ్రంగము మాటుఁ జేసి యరకంటన్ సానురాగంబుగాఁ
జెలినాపై మలపెన్ విలోలతరలస్నిగ్ధంబుగాఁ జూపులన్॥

వసం-అట్లుగాక నిన్నుఁ జూచినతోడనే మేడమీఁదినుండి దిగివచ్చి నీతోడఁ బైఁ గూర్చుండు ననుకొంటివాయేమి? నీపై నాపైదలికి వలపంకురించినది గనుక నే నిన్నంత యొయ్యారముగాఁ జూచినది. నీవంటి కాముకులపాలిటి కట్టి క్రేగంటి చూపులే మరుని తూపులు.

కృష్ణు--ఆవాలుఁగంటి క్రేగంటిచూపులతో మరుని తూపులెట్లు పనికివచ్చును? చూడు,

మ॥ మును బూఁదూపులఁ దీయవిల్లుఁ గొని యా ముక్కంటికన్మంటచే
తను భస్మంబయిపోయెఁగాని మరుఁ డింతన్వంగి భ్రూవల్లికా
ధను వూన్ దాల్చి నెలంత సోయగపు నిద్దాచూపులన్ దూపులే
యనుసంధించి యదల్చినన్ గెలువఁ డింకా యానాఁడె గౌరీపతిన్॥

వసం--ఆమన్మథుఁ డట్లు భస్మమైపోయినను విరహుల వేధింప మానలేదుకదా. ఎట్లయిన నేమి?

కృష్ణు--ఎట్లుమానును? ఆవిలాసవతి నన్నాలాగున నిజవిలోకన సుధారస ధారలచే ముంచివేసినప్పుడు నాస్థితియేలాగున నుండెననుకొంటివి?

వసం--ఓయీ! అమాయకుఁడా! ఈమాటగూడ నాలోచనీయమే. పందికొక్కువలెఁగన్నములు త్రవ్వుటకే వీఁడు నీయింటఁజేరినాఁడు. వీనినిఁకఁ దొందరగా బోనులో వేయ నుపాయమాలోచింపుము.

కేవం--ఓయి దుష్టబ్రాహ్మణుఁడా! ఈలాటి యిచ్చకాలతో నీవు చిరజీవివై కాకివలె బ్రతుకుచున్నావు.

శత--మామా! వినుచున్నావుకదా వీరి యన్యాయంపుఁబలుకులు.

కం॥ తనపైవచ్చిన యీనిం
దను నాపైఁద్రోసి తాను • తప్పుకొనంబ
ల్కినపల్కులివ్వి నమ్మకు
చెనఁటిని దలదడిపి బాస • చేసినయేనిఁ॥

సత్రా--ఈవృత్తాంతమంతయు నాకు వత్యాశ్చర్యముగానున్నది. నేనెవరిమాటలని నమ్ముదును. కృష్ణా! శతధన్వా! మీకిరువురకు నేనొకమాటఁజెప్పెద వినుండు. నాకు సత్యయనునొక్క కన్యారత్నంబు కలదుకదా. ఇంతయేటికి?

శా॥ ప్రారబ్ధంబునఁ దీయబడ్డ నను జ • ప్రాణంబునెవ్వాఁడు తే
నేరండమ్మణియందమా యెచటనే • నిక్ జిక్కఁగావచ్చునేఁ
డో కృష్ణో శతధన్వయో మఱియు నీ • వో లేక యింకెవ్వఁడో
చోరుంబట్టికి నాకు దానినెవఁడి • చ్చున్ వాఁడె నాయల్లుఁడౌ॥

శత--ఓకీ! కేవంతా! కార్యము మించివచ్చినదే. నేనామణి యెక్కడ సాధింతును. సాధింపకున్న సత్యనాకెట్లు దక్కఁగలదు.

కేవం--(సహాస్యముగా) సాధించినను లేకున్నను బరువునకైన మాటయని చూడుము.

శత--మామా! అట్లైన నీవామాటమీఁద నిలిచియుండుము.

వసం--ఓయీ! నిర్భాగ్యుఁడా! ఇప్పటికైన వీఁడు దొంగయాట నీకు రూఢమయ్యెనా? ఆమణి వీఁడే హరించినాఁడు-నీవిప్పుడు కూఁతునిచ్చెదనను నాసతో దెచ్చి యిచ్చెదనని చెప్పుచున్నాఁడు.

సత్రా--నాకెవ్వరట్లిచ్చిననేమి? మణి మఱల నాకులభించుటయే నాకుంగావలసినపని. అలాగుమణి యిచ్చినవానికే నాకుమారినిచ్చుట తథ్యము.

వసం--సత్రాజిత్తూ! కన్యావిక్రేతవై యిదివఱకేమాత్రము ధనము సంపాదించినాఁడవు పిల్లనిచ్చెదనని యాసపెట్టి నగలక్రిందననియుఁ జీరలక్రిందననియు నీశతధన్వి యొద్దనుండి యెంతసొమ్ము లాగినావేమి?

సత్రా--మహాబ్రాహ్మణుఁడవైన నీవు నన్నాక్షేపింపఁదలఁచినదే.

కృష్ణ--మిత్రమా! ఈశతధన్వి మణి హరించియేయుండునా యేమి. నిజముగా వీఁడే మణి హర్తయైనచో నాకోరికలన్నియు సర్ధములు కదా.

వసం--విచారింతము రమ్ము.

కృష్ణ--సత్రాజిత్తూ! నేను నమ్మణికై ప్రయత్నించెదను. నీవనినమాట మాత్రము తప్పిపోకుము.

సత్రా--ఇటు సూర్యుండటు నుదయించునెట్లు?

కృష్ణ--అలాగైన మాకు సెలవిమ్ము. వసంతకా! రమ్ము. (నిష్క్రమింతురు)

సత్రా--నేనును బోయివత్తును. (నిష్క్రమించును)

శత--అయ్యో! నాయదృష్టరేఖఁ దుడిపింప నీకృష్ణుఁడెక్కడనుండి దాఁపరించెనో అయినను గృష్ణుఁడు చేసినదేమున్నది; అక్రూరా! ఎంతలో నెంతవైపరీత్యము వచ్చినది

మ॥ అకటా! పీఁటలమీఁది పెండ్లి వృథనే • యాకన్య నాపాలు వే
టకు నేలాచనెనో శ్యమంతకము తా • నట్టి మాత్ర సేనుండదే
ట్టికి జోరుండు మణీకి హరించి వనవా • టిక వానిశాసించె నిం
తకు బ్రారబ్ధము నాకు నారమణికి • దప్పించెఁబంతంబు నక్ ॥

అయ్యో! రేవంతా! ఇంకను నాకీదురాశయెందులకు. ఆచక్కఁదనాలచుక్క నాపాటి నిర్భాగ్యునకు దక్కునా? కాఁగల వివాహమున కిన్ని విఘ్నములేల దాఁపురించెను? ఎన్నిగణించి తెచ్చి సత్రాజిత్తున కిచ్చినఁగదా యామచ్చకంటి నాకు భార్యయగునట మాయావియగు గోపాలునితోఁ బ్రతిసుటించి నేను మణిసాధించెదననుట కలలోని వృత్తాంతంబు. ఏమి సేయుదును (ఆలోచించి) రేవంతుఁడా! ఈవిషయమై మనచిర మిత్రుండగు శంబరాసురుండేమైన సహాయము చేయునేమో? వాఁడు కంసమిత్రుండగుటంజేసి కంసధ్వంసియగు కృష్ణునితో నెల్లప్పుడు బలవద్విరోధంబు వాటించుచుండును. మధురాపురంబునకేగి వానింబిలిచికొని వత్తువా!

రేవం--స్వామి యాజ్ఞయైనట్లు.

శత--శీఘ్రముగఁ బొమ్ము.

రేవం--(నిష్క్రమించును)

శత--రేవంతుఁడేగు నంతకు వాఁడు మధురాపురంబున నుండునో లేదో

రేవం--(ప్రవేశము)

శత--ఏమి రేవంతుఁడా! అప్పుడే వచ్చితివి?

రేవం--శంబరాసురుఁ డిచ్చటికి వచ్చెను.

శత--ఏఁడీ ఏఁడీ?

శంబ--(ప్రవేశము)

శత--మిత్రమా! అందఱును క్షేమమా?

శంబ--అయ్యో! రామకృష్ణు లిరువురు సజీవులైయుండఁగా మాకు క్షేమమెక్కడిది? చూడు,

శా॥ శూరోత్తంసుని కంసునిన్ జెలులతో • జుట్టాలతో సేనతోఁ
బోరన్ జంపిన రామకృష్ణుల శిరం • బుల్ నేలపైఁ రాల్చి వీ
రారంభంబునఁ దద్గళద్వయవి ని • ర్యద్రక్తకల్లోలినీ
ధారాస్నాతుఁడఁ గాక నాహృదయసం • తాపంబు చల్లారునే

శత--(సహాస్యముగా) రేవంతుఁడా! వీనికి రామకృష్ణులపై వైరము విస్తారముగా నున్నది యిది నాకార్యంబునకు మిక్కిలి యనుకూలము కదా. అదిగాక తలంచిన మాత్ర యీతఁ డిక్కడికి వచ్చుటయు నా ప్రయత్నంబునకు శుభసూచకం బనియే తలంతును. ఏమందువు?

రేవం--అవును. కాఁగల కార్యంబులకెల్లప్పుడు ఈలాటి శుభశకునములు పొడఁగట్టుచుండుట సహజము. దీనివలన మనపని పూర్ణముగాఁ దీఱకపోదు.

శత--మిత్రమా! శంబరా! సమయము వేచియున్న నీకు రామకృష్ణు లేనాఁటికిని జిక్కఁ బోరు. ఏనాఁటికో యన నేల యిప్పుడు నామూలకముగా నీకు సమయము దొరకినది

శంబ--అదియేమి? చెప్పు చెప్పు.

శత--నేను వరించిన సత్రాజిత్తుకూఁతును దానుగూడ వరించి నావివాహమునకు భంగము చేయుటకుఁ గృష్ణుఁ డిప్పుడు ప్రయత్నించుచున్నాఁడు.

శంబ--పిల్లనిచ్చువాఁడు సత్రాజిత్తు నీపక్షమైయుండఁగాఁ గృష్ణుఁ డెట్లు నీవివాహమునకు భంగము గావింపఁగలఁడు.

శత--అవ్వృద్ధరాజునకొకమాటయైన యొకపలుకా! తాను ప్రసేనుని కారణమునఁ గోల్పో

యినమణి నెవ్వఁడు తనకు సంపాదించియిచ్చునో వానికిఁగన్యనిచ్చెదనని యి
ప్పుడు చెప్పుచున్నాఁడు.

శంబ--నీవుఁగన్యనిచ్చుటకు నొప్పుకొని యిదివఱకే వివాహప్రయత్నములు సయితము
చేసినాఁడుకదా.

శత--అయ్యో! అంతయుసిద్ధమైనవివాహమునకే యిన్నియడ్డగాట్లు! ఏమిచెప్పుదు,

మ॥ సరసాలాపములాడుచున్ బడతులో • సత్యాసతీ! పెండ్లికే
పరుదెంచున్ శతధన్వి నీమగని పే • రాసక్తివల్లింపుమా
పొరపాటొందెదు పెండ్లిలోనన ముదం • బుంగోపమున్ లజ్జయున్
బెరయన్ మోమరవాంచుచుండునఁటత • న్వీరత్న మొయ్యారియై

శంబ--మిత్రమా! చింతింపకుము నిర్వక్రపరాక్రమ తేజోవిరాజియగు నీశంబరాసురుఁడు
నీకై తనప్రాణంబులనైన నర్పింప సిద్ధముగానుండఁగాఁ గృష్ణుఁడెట్లు మణిసాధిం
చి తెచ్చి సత్యం బెండ్లియాడఁగలఁడు. అదిగాక యాశ్యమంతక - మే పొంతఁజేరెననీకేమి
వినుము,

మాలినివృత్తము॥ ప్రకటితఘనమాయా • ప్రౌఢవిద్యానవద్య
ప్రకృతివిధుతమత్తా • రాతిసేనాకుఁగృష్ణుం
డాకగణనయె కేళీ • యుక్తినామాసికం బె
ట్టికిఁ గొని చనుదెంతున్ • కివిన్నాపూవుబోణీ॥

శత--మిత్రమా! నీవచనములు నాకిప్పుడు సుధారసధారలుగానున్నవి. ప్రాణమిత్రుఁడ
నఁగా నీయట్టివాఁడేకదా. చూడు,

ఉ॥ బాగుగనున్నచోఁ బరమ • బంధువులందఱుభూమిలోననా
బాగుమఱొక్కలాగయిన • బంధువుఁడొక్కఁడు గానరాఁడుబా
గోగులనొక్కరీతి నెనఁ • డొచ్చి సుహృజ్జనవృత్తినుండువాఁ
డెగద ప్రాణమిత్రుఁడు స • మీడితబంధుఁడు మానవాళికిన్॥

ఇఁక నాకార్య మవశ్యముగా నెఱవేఱునని యే నెంచెదను.

శంబ--నెఱవేర్చిన దేయనుకొనుము ఇంకను దానికై చేయవలయు కార్యాలోచన మిఁకఁ
గింతురమ్ము. (నిష్క్రమింతురు)

ఇది ప్రథమాంకము.

సంపూర్ణము.



సాత్రాజితీయము

ద్వితీయాంకము.

(రంగము) ద్వారకాపుర బాహ్యోద్యానవనము.

(ప్రవేశము శతధన్విసేవకుఁడు రేవంతుఁడు)

(కన్నులు నులుముకొనుచు మెడలు విఱుచుచు నావులించుచు) రామరామా! బొత్తుగా నిద్దరయన్న మాటలేక యవయవములన్నియు విఱుగగొట్టినట్లున్నవి. కను ఱెప్పల కొండంత బరువు గట్టినట్లుండి తమంతట తాము మూఁతలుపడుచున్నవి. యెట్టులో ప్రయత్నముచేసి ఱెప్పలు పైకెత్తితినా కనబడు వస్తువులన్నియు నేమో బూచులుగాఁ గనఁబడుచున్నవి. ఒకపగలా ఒకరాత్రియా మూడుపగళ్లు మూడురాత్రులు నిద్దరయన్న మాటలేక కన్నపుదొంగలవలె నూరంతయు నేనును మాస్వామియగు శతధన్వియును నాతని చెలికాఁడు శంబరాసురుఁడును మణికై వెదకి వెదకి అలసిసొలసి విసికి వేసారితిమి. ముక్కిడిమానవులందఱు వారక్కసిముండకొడుకనేమి. వాఁడెన్ని రాత్రులైనను నిద్రగాయఁగలఁడు. నేనెక్కడ క్షణము భోజనకాలమున కాలస్యమైన నోర్తునుగాని నిద్దర కట్లోర్వను. ఇప్పు డీయుద్యానవనమునకువచ్చు కళావతితోఁ గొన్ని రహస్యములు చెప్పి రమ్మని స్వామియైన శతధన్వి నన్నుఁబంపె. కళావతి యిచ్చటనున్న దేమో పిలిచెదను (అని) ఓకళావతీ! కళావతీ! (ఎవ్వరు పలుకకుండుటం జూచి) ఎవ్వరున్నారిచ్చట వల్లకాటివారు అరిచి యరచి నాగొంతుపగిలిపోవఁజేసినదే కాని ఇచ్చటపలుకువారెవ్వరులేరు ఆదానిసకూతురు నిక్కుచు నీల్గుచు సొక్కుచు సోలుచు నెప్పటికిచ్చటికివచ్చునో! అందనుక నేనీక్రొమ్మావిగున్న నీడఁబరుండి పోయిగా నిద్రాసౌఖ్యమనుభవించెదను.

(పరుండి గుఱువెట్టి నిద్రపోవుచున్నాఁడు.)

(ప్రవేశము విదూషకుఁడు వసంతకుఁడు)

మాకృష్ణుండేవేళ నాసాత్రాజితింజూచెనోకాని యాతనివిరహమంతయు ఈమూ సరివానిచావునకు వచ్చినది. ఆసత్యభామ ఈవేళ కేళారామమునకు వచ్చియున్నదేమో

చూచిరమ్మని నన్నాతఁడు పంపఁగా నిప్పటికి వచ్చితిని. (అని నడచును) ఈ కెలంకుల నెక్కడను జెలువలయలికిడియే లేకున్నది. (అనిముందుఁజూచి) ఓహో! వీఁడెవఁడు. కృతయుగమునాఁటికుంభకర్ణుఁడు పోలె నీద్వాపరమునఁ బ్రత్యక్షమయినాఁడు. ఓసీ! వీనిగుఱ్ఱు క్షీరసాగరమథనధ్వనిని నధఃకరించుచున్నది. దాఁకవంటి వెడందనోరు దెఱచికొని ఈఁగలుమూఁగుచున్నను దెలియక గుఱువాని నిద్దుర బోవుచున్నాఁడు. వీఁడు రేవంతునివలెనున్నాఁడు (అని సమీపించును)

రేవం--కళావతీ! యెంతసేపటికి వచ్చితివే? [అనికలవరించును]

వసం--వీఁడేమో కలవరించుచున్నట్లున్నాఁడు. వీనిచేత నింకను బ్రేలించెదను. రేవంతుఁడా! యిప్పుడే వచ్చితిని.

రేవం--కళావతీ! శతధన్వి కృష్ణరూపమున వచ్చుచున్నాఁడు. సత్యభామ నుద్యానవనమునకు దీసుకొనిరమ్ము

వసం--ఎప్పుడు?

రేవం--సందెవేళను. పిమ్మట శంబరుఁడు సత్యభామ రూపముతో వచ్చును.

వసం--ఆలాగా? [తనలో] మాయావియైన శతధన్వుఁడు సాత్రాజితి నెత్తికొనిపోవుటకు బన్నిన పన్నాగము కాఁబోలును. నేనీవృత్తాంతము మాగోపాలునకెఱిఁగించి ముందాతని నిక్కడికిఁదీసికొనివచ్చెదను. [అని నిష్క్రమించును]

[పిమ్మటఁ గళావతి ప్రవేశించుచున్నది].

కళా--కృష్ణునికైననే కాఁబోలు మేల్పడి ముక్కుటవయిన వసంతతాపముచే సన్నఁగా నున్న భర్తృదారికకై మృణాళములును లేఁతయాకులును గొనిపోవ నేనీ యుద్యానవనమునకు వచ్చితిని. ఎంత చెప్పినను మాశతధన్వునిమాత్రము సత్యభామ వరించునట్లులేదు. [ముందు నడచిచూచి] ఏటికో రేవంతుఁడిక్కడఁ బరుండుకొని నిద్రించుచున్నాఁడు. రేవంతుఁడా! లెమ్ము. [అని చేతితోఁ దట్టును]

రేవం--గుఱుపెట్టుచు బొర్లుచున్నాఁడు.

కళా--చచ్చినవాఁడా! బావురుబిల్లలు పోట్లాడుచున్నట్లున్న నీగుఱుక విని నాకుభయమగుచున్నయది. ఈపాటికి నీవునిద్రలెమ్ము.

[అని కొట్టుచున్నది]

రేవం--(అదిరిపడి లేచి వికారముగాఁజూచుచున్నాఁడు)

కళా--ఓరి కుంభకర్ణుఁడా! నిదయ్యెపుఁజూపులుమానివేసి యీపాటికినీవు మేలుకొమ్ము

శతం--ఎవరిది. (పరికించి) కళావతీ! నీవఁటే నీకడు ప్రవక సత్యభామను నేను చెప్పినట్లుద్యానవనమునకుఁ దీసికొనివచ్చితివా?

కళా--ఎవరు చెప్పినట్లు?

శతం--నేను నీతోఁ జెప్పలేదఁటే?

కళా--ఎప్పుడు?

శతం--ఇంతకుముందే!

కళా--నే నెఱుఁగ నే

శతం--(తనలో) నేను నిద్రమబ్బున నుఇక్వేటితో నైన నసందర్భముగా వాగితినాయేమి? యేమో కానిమ్ము (ప్రకాశముగా) కళావతీ! స్వామియైన శతధన్వుఁడు గాను నీకుఁ గొన్ని రహస్యములు చెప్పుమని నన్నంపెను ఇటు వినుము.

(అని తలపట్టుకొనుచున్నాఁడు)

కళా--అక్కడనుండి చెప్పరా. ఇక్కడ నెవరున్నారు?

శతం--ఓసి పిచ్చిదానా! గోడలకు సహితము చెవులుండునే.

(అని చెవిలో రహస్యమభినయించును)

కళా--మంచియుపాయమాలోచించినావు.

శతం--మేమాలోచించినను నీసహాయము లేనిది శతధన్వునకు సత్యభామ దక్కదు.

కళా--నాచేతనైనన్ని పాట్లుపడెదను. నాబహుమతిమాట మఱచిపోవలదని మీశతధన్వునితోఁ జెప్పుము. ఆసత్యభామ కృష్ణునకుంగాకుండ నేనును ననేక మాయోపాయములంబన్నుచునే యున్నాను. రుక్మిణి పరిచారికయగు మదనికతో "ఏమే కృష్ణుఁడు సత్యను పెండ్లియాడుటకుఁ బ్రయత్నించుచున్నాఁడఁట. ఈవృత్తాంతము మీదేవితోఁ జెప్పుము. నీకును మంచికానుక నిచ్చెదను" అని చెప్పితిని. రుక్మిణి యెట్లును కృష్ణుని ప్రయత్నము సాగనీయదు.

శతం--మంచిపని చేసితివి. నీవు నీశక్తియంతయు శతధన్వునకై ధారవోసి పనిచేయుము నీకష్టముంచుకొనువాఁడుఁ గాఁడు.

కళా--మా చెదఁగదా నేను తొందరగా మృణాళములు సేకరించుకొని పోవలయును లేకున్న నాకొరకై నన్నుఁజూచిన మొగము మాడ్చుకొనుచుండుఁ సత్యభామకు మఱింత కోపము వచ్చును. దాస్యమునకై యొకరికి శరీరమమ్ముకొనినప్పుడు స్వ

తంత్రతయొక్కడిది? కూరుచున్న నొకతప్పు నిలుచుండిన నొకతప్పు నీవుపొమ్ము నేను సందెవేళ కీయుద్యానవనమునకు సాత్రాజితి నెట్టులయిన దీనికొనివచ్చెదను. శతధన్వుని యథావిధిగా రమ్మనుము.

(ఇరువురు నిష్క్రమింతురు)

[ఇది ప్రవేశకము]

[పిమ్మట వసంతకద్వితీయుఁడై కృష్ణుఁడు ప్రవేశించుచున్నాఁడు]

వసంతకా! మనమా రేవంతుని కలవరింపుఁబలుకులయందు విశ్వాసముంచి యీశవరికారామమునకువచ్చితిమి- నీవుచెప్పినవృత్తాంత మెంతవఱకునిజమో యూహింపరాకున్నది.

వసం--యూహించుటకేమున్నది. శతధన్వుఁడును నా రేవంతుఁడును నిరంతరమీ దురాలోచనములఁ జేయుచుండినఁ గాని నిద్రయందుఁగూడనవి తలఁపునకువచ్చి కలవరింపుల మూలకముగా వెలిఁబడవు. మిత్రమీరా దినమందఁ గనుపొప్పపుట్టదుగదా!

కృష్ణు--సరియేకాని వానికలవరింపులవలన నీవేమని యూహించితివి?

వసం--నీయందు సత్యకనురాగముకలదని స్పష్టముగాఁ దెలిసినది.

కృష్ణు--ఎట్లుతెలిసినది?

వసం--నీయందామెకు వలపుండుటంజేసియే నీరూపముధరించి తాను సత్యకడకువచ్చెదనని శతధన్వుఁడు చెప్పినట్లు రేవంతుఁడు కలవరించెను.

కృష్ణు--మిత్రమా! ఈవిషయమయి నీకున్నంత విశ్వాసము నాకులేకున్నది ఏమన,

చ॥ పరిచయమేమి యొప్పదను, ♦ పావనసత్కులధన్యకన్య యీ
వరకె మనోజ్ఞగుణించి యుప ♦ వాదము మోసితినాపె తండ్రిచే
నిరవనియేమిసేయునది ♦ యేమగునో భవదీయవాక్యముల్
పొరిపొరినూపుచున్నయవి ♦ పో మదినుయ్యెలలీలనాసలర్॥

వసం--పరిచయము నీవకలిగించుకొనవలయునుగాని యూరకయెట్లుకలుగును? అడుగనిది అమ్మయైనను బెట్టదు. పోనీ నీవామెను చూచితివికదా- యిప్పుడామెను గుఱుతైనఁబట్టఁగలవా? అది చెప్పు?

కృష్ణు--అయ్యో మిత్రమా! అట్లందువేమి?

చ॥ తలపునఁగట్టిగానిలిపి ♦ ధారణఁజేసి లతాంగి రూపముల్
దలఁచుకొలందినాచెలి య ♦ థాస్థితి నచ్చునఁబోసినట్లుగా

మెలఁగెడు నాపమానసమున • మేనుగగుర్పొడుచుండె యథార్థపుం
బులకలొ నిర్ణయింపుమిదె • ముద్దియ నిద్దపుఁ జూపుఁ దూపులో ॥

వసం--ఇవియన్నియు మన్మథపిశాచమావేశమైనప్పుడు పుట్టుచుండు వికారములు

కృ--ఆహా! భగవానుఁడా! కామదేవా! నీవొక్కఁడవే జగదేకవీరుండవు చూడు.

మ॥ శివుకన్నె నిన్ను హరుండు ఫాలనయనా • గ్నిం గాల్చి భస్మంబుగ
న్నివ యేనిం బెనుబూదివై జగములన్ • వేధింతువు పూదూఁపులన్
గొనివజ్రాయుధధారి నేగెలిచి అం•కుల్గట్టియాడింపవె
వ్యసనీ వేమి యొనర్పవంగజ! భవ•ద్వ్యాపారముల్ చిత్రముల్ ॥

వసం--మిత్రమా! యీకదళికారామము చూడుము.

కృ--ఈయారామమాకన్యామణిలావణ్యమే నాకుస్మరణకుఁ దెచ్చుచున్నది చూడు,

మ॥ అళులు, సరోజము, ల్కిసల•యంబులు, కల్వలు పుష్పగుచ్ఛముల్
నళినమృణాళముల్లతల•నంటులు, నెమ్మదికిం లతాంగి సొం
పులఁదలఁపించి నాకువల•పుం దమిఁ బెంచుచునున్న వింక నే
నలకలవాణితో సరస•మాడి కృతార్థుఁడ నౌట యెన్నఁడో ॥

వసం--మిత్రమా! నీవు విస్తరిలో వడ్డించుచుండఁగనే తొందరపడుచున్నావు.

కృ॥ ఇదిలోక సామాన్యమే చూడు.

గీ॥ వేడ్కఁగార్యంబుదొరకొను • వేళకన్న
నాసహెచ్చుఫలోన్ముఖం • బగుచునుండ
నధికముగుమొల్కఁగానున్న • యదనుకన్న
పెద్దదై చెట్టు ఫలమిచ్చు • వేళనాస ॥

వసం॥ ఇంతకు నీవలపువృక్షము ఫలోన్ముఖమైనదని ధైర్యము కలిగినదా?

కృ--సత్యాగమనవసంతసమయమునం గాని చిగిర్పనేరదు.

వసం॥ ఆ మెనీపాటికి కదళికారామమునకుఁ గళావతి తీసికొని వచ్చియేయుండును.

కృ--వచ్చినదేమో చూచెదము ముందు నీవు నడువుము.

వసం--నాకు శుభలేఖ వ్రాసియిమ్ము. రావలసిన దోవతులచాపక్కడనే కాఁబట్టు
కొందును

కృ--దోవతులచాపుకాదోయీ కంకణములేవచ్చెను.

వసం--నేనికిఁ గంకణములు?

కృ--నీరెండుచేతులకు

వసం--కాదు రెండుకన్నులకును

కృ--అదియేమి

వసం--నీకును నీక్రొత్తకన్నియకును మధ్యరాయబారములు చేసినందులకు రుక్మిణీదేవి నావెన్నుపాము విఱుగఁగొట్టుటచేత నారెండుకన్నులకును గావలసినన్ని కంకణములు అనఁగా కన్నీళ్లు

కృ--వసంతకా! భయంపడకు

వసం--నీవుకూడ నాశిక్షలోఁ గొంతపంచుకొందువు గనుక నాకెక్కుడుభయము లేదు.

కృ--సరికాని వసంతకా! యింకను నానెచ్చెలి యిచ్చటికి వచ్చినట్లగపడదు.

వసం--రాలేదని నీకెట్లు తెలిసినది?

కృ--మిత్రమా! ఎట్లు తెలిసినదా! వినుమిచ్చట,

ఉ॥ తరుసంతానము నాత్మదోహదనితాం • తశ్రీల నింపారలే
దరయన్ దెమ్మెరకున్ గురంగమదగం • ధామోదమే లేదు నా
సరసాలాప వయస్యలన్ గలిసి ము • చ్చట్లాడినట్లేవనా
తరమంతన్ బ్రవహింపలే దురుసుధా • ధారాసరిజ్జాలముల్ ॥

వసం--అట్లాయైనఁ గొంచెము ముందునడువుము

కృష్ణు--(నడచుచు) మిత్రమా! ఇక్కడనిలుము నాచెలియచే దోహదక్రియలం గాంచి వర్ధిల్లు నీవనస్పతులేమయిన నాయనురాగ మెఱుంగునేమో యడిగి చూచెద,

మ॥ మెలఁతన్ గాంచితివే యశోకమ! యిదే • మేపల్క వాకల్కినై
నలుకాతన్నునఁటంచు సన్ను? సురపొ • న్నా! నిన్నునన్ గన్నన
వ్వులపాల్సేయునఁటంచు నల్కవినలే • వోమాట! సివేనియున్
దెలియంబల్కు రసాలమా! చెలియనన్ • గేలంగిలాలించదే ॥

(కొంచెమూఱకొని) మిత్రమా! నాపల్లవపాణికి మోహ్మవి తెనచిగురాకువన్నె యనప హసించుచున్నదను నీరసముచేఁ గాఁబోలు నీరసాలమును నాసువతి ముదఁగోపక్రి మునేవహించి యూరకున్నది చూడు

వసం--ఊరకోలేదు దానిమూగసైగలు నీకుఁదెలియలేదు కాని పిల్లగాలిచే మెల్లఁగాఁ

కదలుచున్న తనచిగురాకుచేతులతో నీచెలియ యీవంకగా వచ్చుచున్నదని నీకుఁ జెప్పుచు నేయున్నది చూడు మాప్రక్కనుండి మట్టెలరవళిగూడ విన వచ్చుచున్నది.

కృ--(చెవియొగ్గి) నిజమేసుమీ!

గీ॥ దట్టమగుతీవె పొదరింట్లు • దాఁటియిటకు
వచ్చుచున్నదిచూడు నా • ప్రాణపదము
నిబిడమగు మేఘపంక్తుల • నిర్గమించి
శ్లోకనేతెంచు జాబిల్లి • రేకవోలె॥

వసం--ఏదీ ఏదీ ఎక్కడెక్కడ (అని చిందులు ద్రొక్కుచున్నాఁడు)

కృ--మూఢుడా! నీవిప్పుడల్లరిచేయకుము. నిన్నొక పెద్దమర్కటమనుకొని స్త్రీజనము బెదరిపోవును

వసం--పెద్దమర్కటము నేనైనయెడల నేగొప్పవాఁడనేయగుదును. ఆజాతియేకదా సముద్రమునకు సేతువుగట్టినది

(పిమ్మటయథోక్తముగా సాత్రాజితీ కళావతీ మంజువాణులతోఁ బ్రవేశించుచున్నది.)

మంజు--ధన్యపాదారికా! ఇటుయిటు

కళా--నెచ్చెలీ! నమ్మ ఈకదళికారామము చిగురాకుచేతులతో నిన్ను గారమ్మని పిలుచుచుఁ జిలుకపలుకులచేఁ గుశలప్రశ్నలడుగుచున్నది

సాత్రా--కళావతీ! నేనును నానెచ్చెలులైన యిచ్చటికన్నె తీవియల నెట్టులెట్టులాదరింపవలయునో యట్టులే యాదరించెదను ఆవైపునకుఁబోవుదము రమ్ము

కృ--వయస్యా! ఈమెసౌందర్యంబసదృశముగదా చూడు,

చ॥ పొలఁతుకనెన్నినాళ్లు తల• పోసి సృజించెనో యవి ర్చరించి, యా
కళుకుఁగనుల్కపోలముల • కాంతియుఁబల్చనిమోవికెవి. వ
ర్తులకుచపాళిసంపదయు • దోర్యుగలీల పిఱుందుచందమున్
మలచినరీతిఁ దాపినక్ర • మమ్మునఁదీర్చినయట్లు రాజిలెన్॥

మిత్రమా! ఈకన్యారత్నమును జూచుటకు నాకు నేత్రద్వయము చాలకున్నదికదా

వసం--ఎట్టులో యింద్రుఁడు వేయికన్నులను సంపాదించినాఁడు నీవట్లు చేయక పోయితివి.

కృ--వసంతకా! నీవిప్పుడు హాస్యములు చాలింపుము. తదేకనిష్ఠాగరిష్ఠుఁడనై నాయ న్నుమిన్నం గన్నులారఁగాంచెదను

శా॥ ఆమూలంబుగఁబుల్కరించెడి వయ • స్యా! మేను, పూఁబోఁడి నె
మ్మోముందామరపై, విశాలనయన • పుంగల్వపూదోయిపై
సామోద స్తనమంజరీయుగళిపై • నత్యంతము౯ స్వైరలీ
లామోదంబున మత్కటాక్షమధుపం • బాసక్తిఁ గ్రీడింపఁగ౯॥

వసం--వయస్యా! నీవుక్షణమాత్రమూరకుండుము. ఈచెలులసంభాషణము విందము

కృ--అలాగైన వారికి నగపడకుండ నీపూవుటీరముమాటునఁ బొంచియుందము రమ్ము

(అట్లుచేయుచున్నారు)

కళా--(స్వగతము) శతధన్వుఁడు రేవంతునితోఁ జెప్పిపంపిన సెలవుప్రకారమాతని కోర్కె దీర్చుటకేదో యొకమాయోపాయము బన్ని భద్రదారికను నిక్కడకుఁ దీసికొని వచ్చితి శతధన్వుఁడును కృష్ణరూపంబుధరించి యీపాటికిక్కడకువచ్చియుం డును. ఆతఁడేలాగో యీసాత్రాజితిని నేఁడెత్తికొనిపోకమానఁడు. కృష్ణుఁడే తనకుఁ బెనిమిటికాఁగలఁడని త్రుళ్లిపడుచున్న భద్రదారికపొంగంతయు నేఁటి తోఁ జల్లారును

మంజు--ఏమే కళావతీ! ఇప్పుడెందుకే పడిపోయినట్లు నన్నును భద్రదారికను నీసం దెవేళ నిక్కడకుదీసికొనివచ్చితివి?

కళా--మంజువాణీ! ఇంతలోనే యలసిపోయితివటే. చేతులార మనమునాటికొనిన పూలతీఁగెలకు నీరుపోసి తగిన తరువులకు నల్లుకొట్టకపోయినయెడల వానికిఁ జక్కఁదనమెట్లువచ్చునే?

సాత్రా--ఔనే కళావతీ! నీవు చక్కఁగాఁబలికితివే

కృ--వసంతకా! ఈకళావతిపలుకు పొగడఁదగియున్నది చూడు,

గీ॥ ఒకరికొకరి రీతిజోడుగ • నుండకున్న
నాయికానాయకులకేమి • హాయిగలదు
లతలకుండగు జెట్లు చె • ట్లకునుదగిన
లతలుగూడనిచోటఁ • జెల్వంబుగలదె॥

కళా--భద్రదారికా! ఇక్కడఁ గాదు; దట్టముగావేసిన చలువపందిళ్ల నల్లుకొని నిండా

రఁబూఁచిన సన్నజాజులమీఁదను బండిగురివిందపూవులమీఁదను బ్రాలి తీయని తేని
యను గ్రోలి యటుపిమ్మట నామాల ముదురబండినపనసపండులలోని రొడికలఁ
జవిమూచుటకు నేమో సరసములాడుకొనుచున్నట్లు ఝంఝామ్మ్రోయుచుఁ బరు
వెత్తుచున్న యీ తేఁటిదంపతుల కోలాహలము వినుము

సాత్రా--కళావతీ! అదేమోకాని యీ తేఁటిదంపతులకోలాహలము నా చెవులకుఁ గటు
వగుటయేకాక తలదిమ్ముగూడ ఘటించుచున్నదే

కళా--ఆలాగా! ఇంతకు నీమనస్సిక్కడలేదులే

సాత్రా--(కొంచెము కోపముతో) మఱియెక్కడనున్నదే?

కళా--ఎక్కడ నెందుకుండును? యెల్లకాలము నీకా (శంకించి) ఎందుకులే

సాత్రా--కళావతీ! ఏమిసరసములేయివి?

కళా--ఏమి సరసములా? పెండ్లిసరసములు.

సాత్రా--ఎవరిది పెండ్లి

కళా--ఎవరు తొందరపడుచున్నారో వారిది

సాత్రా--చాలునులే నేనేమియుఁ దొందరపడుచుండుటలేదు

మంజా--ఆలాగైన నీకీ కులుకెందుకుగాని పెండ్లియనఁగా నాకొకచిత్రమయిన యూహ
తోఁచినది; భర్తృదారికా! పుష్పాడితును పసపుఁజీర ధరించి చిగురుదోయిఁటి
తో మొగ్గలను ముత్తెంపుసేసల నీనుచున్నట్లైఁ బోయుచున్న యీమాధవీలతిక
యేలాగున్నదో చూడు;

కళా--భర్తృదారికా! యేలాగున్నదోఁ జెప్పనా?

సాత్రా--చెప్పు

కళా--ఓపు నీవు పెండ్లికూఁతురవై శతధన్వునిపై నెగిసి యెగిసి తలఁబ్రాలుపోయుచు
న్నప్పుడేలాగుందువో యాలాగున్నది

సాత్రా--కళావతీ! చాలును ఆశతధన్వునిపై నీకున్న బాళియంతయుఁ బైకిఁ బొంగుచున్నా
వు కాఁబోలు యీలాగునఁ బరిహాసములాడుచుండు నీకడ నేనెందుకు నిలువ
వలయు? మఱియొకచోటికే పోవుదును; మంజువాణీ! రావేపోదము

(మంజువాణిచేయిపట్టుకొని పోవుచున్నది)

కళా--పోనీ! నీకింతలో కోపమయిన నేనే వెళ్ళిపోవుదును (స్వగతము) ఏలాగో నే
నిక్కడనుండి వెళ్ళి కృష్ణునిరూపముతో వచ్చిన శతధన్వుని యీమెకడకంపి దీని

త్రుళ్ళడఁగింపఁగలయుఁగదా. ఇప్పుడు నాకిది యొకమినుగూడ దొఁరికినది
(పరిక్రమించును)

కృ--మిత్రమా! ఈకళావతిపట్టుపట్టి యీకన్నియను శతధన్వునికే యిప్పించి తనపంతము నిగ్గించుకొనునాయేమి?

వసం--పద్మినికిని దోషాకరుఁడైన చంద్రునకును నెవ్వరు సంబంధము కలిగింతురయ్యా ఆహా! శతధన్వుని పేరు వినినతోడనే నీనెచ్చెలిముఖవైఖరి యేలాగున్నదో దానినైన నూహింపవేమి?

కృ--నిజమే సుమీ చూడు,

ఉ॥ ఇంచుక లేనియుల్క నటి • యించి ముఖాబ్జము లేఁతసిగ్గునన్
వంచుటకన్యకాతతికి • నైజము కాఁగల భర్తపేరు సూ
చించుచు నెచ్చెలుల్ పరిహా • సించు నెడన్ జిగురాకుమోవిపైఁ
గొంచెపునవ్వులొఁగలుగు • కూరిమి చెప్పక చెప్పుచుండునన్॥

అట్టిమందహాసాదికంబులేవియు లేక శతధన్వునిపేరు వినినతోడనే చిడిముడిపాటుతోఁ బెడమొగంబయి నానెచ్చెలి యాకలకంబోవుటఁ జూడఁగా నాకిప్పుడూపిరివచ్చినట్లే యున్నది

వసం--వయస్యా! అదిగోఁ గళావతి యీలాగున వచ్చుచున్నది. నేను నిక్కడనుండఁగా నాబావనిసమూతురు చూచినదా నన్ను దెలిసికొనును. కావున నేనీపొదయందు దాఁగియుండును. అప్పుడు గాని నీరూపముతో వచ్చిన శతధన్వునిగా నిన్ను జూచి పొరపడును

కృ--అవును నీవాయోగమునందుండుము

వసం--[అట్లుచేయఁబోవుచున్నాఁడు]

కళా--(ప్రవేశించి) ఇంకను మాశతధన్వుఁడు కృష్ణరూపముధరించి రానేలేదేమి (నడుచుచు) ఇదుగో ఏమండీ శతధన్వుఁడుగారూ!

కృ--శతధన్వుఁడెవ్వఁడే?

కళా--ఎవరన్నవా రే

కృ--ఓసీ! పిచ్చిదానా! నేనుకృష్ణుఁడనే

కళా--ఔనులెండి నాకుఁదెలుసును దొంగకృష్ణుఁడవు

కృ--కళావతీ! ఎట్లుకనిపెట్టితివే?

కళా--ఓయబ్బో! నేదీసినగుంటలో నేనేపడుదునాయేమి!

కృ--నీవు మాయలమాలితనమున నందఱవేసినదానవే కాని నన్నిప్పుడు శతధన్వుఁడని యెవ్వరైనఁగనిపెట్టఁగలరా?

కళా--మొట్టమొదట నేనేపొరపాటుపడనుంటిని. ఇప్పుడుకృష్ణునకునునీకును నేమియు భేదములేదు.

కృ--నన్నిప్పుడాసన్నెలాడి వరించునా?

కళా--ఇంకేమిసందేహము కృష్ణుఁడే తనకుఁ జెలిమికాఁడుకావలయునని యూఱక యువ్విళ్ళూరుచున్నది కాని యాసత్యభామ యొక్కతైనను నీవిప్పుడేదానివక్కౌఁగిలించుకొనుము

కృ--కళావతీ! ఇదియంతయు నీవుచేసిన సహాయమేకదా నీయుపకారమును నే నెట్లుదీర్చుకొందునే

కళా--ఎట్లుతీర్చుకొందువో చూచెదఁగాక. ముంజేతులకంకణాలకు నద్దాలెందుకు? కడుపుఁ బోవుచుఁ గూరాకు రుచియడుగుటయెందుకు. నేనిఁకఁ బోయెదఁగాని నీవు మెలఁకువతోఁ గార్యముసాధించుకొమ్ము

కృ--పొమ్ము

కళా--(నిష్క్రమించును)

కృ--దీనిమాటలంబట్టి విచారింపఁగా సత్యకు నామీఁద ననురాగమున్నట్లే తోఁచుచున్నది

వసం--హఠాత్తుగాఁ బఱువెత్తుకొని వచ్చి నమస్కారా! నాకు నిప్పుడు నవ్వునిలుపుట లేదు. ఆకౌస్తుభాన్వేషణ [illegible] గాఁగా దుమ్ముపట్టినాను. కాని భూతమేమి [illegible] వుకాని [illegible] పాతిక పుంజాలవడలగొ [illegible] నాయనము [illegible] నుగాఁ దీర్చపోవును. నీకట్లు వేయుము

కృ--ఆఁగాకున నేకాని నీవిప్పుడిల్లుచేరకుము. ఆయుక్తిమాపుల కళావతి యెక్కడనైనఁ బొంచియుండి నీవలను మిత్త్రిమాపులఁ జూచుచున్నదేమో.

వసం--దానికిఁదగిన వేఁటకాఁడను నేనిక్కడనే యున్నానుకదా. నీవిప్పుడు నిశ్శంకముగా సత్రాజితితో మాట్లాడవచ్చును. అదిగో నామె మంజువాణితో నీలాగే వచ్చుచున్నది.

మంజు--భర్తృదారికా! కళావతి కోపమువచ్చి వెళ్లనే వెళ్లెనుగదా.

సాత్రా--మంజువాణీ! పోనిమ్ము నేఁడానివన్న దేమున్నది. అదే వన్నెప్పుడు పుల్లవిఱుపుమాటలనుచుండును. నాతండ్రి నాకుఁజేసిన యుపకారమునకే నేనుకృశించుచుండఁగా మీఁదుమిక్కిలి కళావతిగూడ నూటిపోటిమాటల నన్ను బరిహాసము లాడుచుండును.

కృ--వయస్యా! ఈయమకు సత్రాజిత్తుచేసిన యుపకారమేమి?

వసం--నిన్న నింటికిఁబిలిచి యీమెను నీకిచ్చి వివాహముచేయకపోవుటకన్న నామెకింకేమియుపకారము చేయవలయు?

కృ--నీవూఱక నాకాసలు పెంచుచున్నావు.

మంజు--ప్రాణసఖీ! నీతండ్రి నీకేమియుపకారముఁ గావించెనమ్మా?

సాత్రా--నావివాహవిషయమయి యతఁడు నాకుఁ జేసిన దపకారముగాక మఱియేమిటే?

కృ--వయస్యా! ఆకన్నియ తనవివాహవిషయమయి ప్రసంగించుచున్నది. నీవు శ్రద్ధతోఁ నాకర్ణింపుము.

వసం--వినుచున్నాను.

మంజు--ఔచెలీ! ఏమన్నావు?

సాత్రా--ఏమనుకొన్న నేమిప్రయోజనమే

చ॥ వరునికులంబు, శీలమును, • బ్రాయమునారసి కన్నెమానసం
బరసినపిమ్మటన్ బరిణ • యంబొనరించుట పాడిగాక ని
ష్ఠురముగఁ బైఁడికాసవశి • క్షుద్రునికొక్కనిఁగట్టి. కూతుకా
పురమును గూలద్రోయుతల • పుత్త్రిదండ్రులకుంటధర్మమే॥

మంజు--ప్రియసఖీ! నీతండ్రి పైఁడికాసవడి నిన్నిప్పుడెవ్వనికీనెంచియున్నాఁడు?

సాత్రా--ఎవ్వనికని చెప్పను. శ్యమంతకమణి సంపాదించి తనకెవ్వఁడిచ్చునో వానికే?

మంజు--దానికై యెవ్వఁడు ప్రయత్నించుచున్నాఁడో?

సాత్రా--మఱెవ్వఁడున్నాఁడు నాదురదృష్టదేవునివలెనున్న శతధన్వుఁడుతప్ప

మంజు--ఆహా! శతధన్వుఁడు నీకు బొత్తుగాఁ దగనివాఁడే సుమీ

సాత్రా--మంజువాణీ!

గీ॥ త్రాచుపామును మెడలోనఁ • దాల్పవచ్చుఁ
గాలకూటవిషంబును • గ్రోలవచ్చు

చిచ్చుసందేహమిచ్చుమై • చేర్పవచ్చు
చెనఁటిశతధన్వునివరించి • చెఱుటకన్న॥

కృష్ణ-వసంతికా! శతధన్వుఁడే మణిసంపాదించి తెచ్చి తన్నువివాహమాడు నేమోయని యీయమ మిక్కిలిశంకించుచున్నది సుమీ.

మంజు-ప్రాణసఖీ! కొన్నినాళ్లనుండియు నీవేలాగో కనబడుచున్నావు. అరవిడిచిమాతో నైనమాటాడవు. పెంపుడుచిలుకకుఁ జక్కెరఁదినిపించుచుఁ బలుకులనేర్పవు. ముద్దుముద్దుగా వీణెయుంబలికింపవు. ఏకాంతమున నీలోనీవే యేమియోయాలోచించుచుందువు. వెన్నెలరాత్రులయందు మునుపటివలె మాతోఁ గ్రీడింపవు. అదియుంగాక నీయునికిఁజూడ నెవ్వనితో యొక్క మహాపురుషునకై మేలుపడి నట్లున్నది.

సాత్రా- (నిట్టూర్పువిడుచుచున్నది)

మంజు-నెచ్చెలీ! ఏమోయాయాసపడుచున్నావేమిటే?

కృష్ణ-వయస్యా! మంజువాణిచెప్పినట్లీమె యెవ్వనికో అకో క్రూరమైన మన్మథార్తికిఁ జిక్కియేయున్నది. చూడు,

చ॥ పడఁతికపోలముల్ సగము • పండినమేల్తమలంపుటాకులై
వడిఁజెలువారెఁ గ్రొంబసిమి • వన్నియ యంతోడివిపాండురచ్ఛవిన్
యుసుగనివేడియూర్పులను • నుగ్మలిలేజగురాకుమోవియున్
గసునసివాడియున్నయది • కన్గవనిద్దురలేమిఁదెల్పెడున్॥

సాత్రా- (ఉలికిపడుచున్నది.)

మంజు-ప్రియసఖీ! ఏమేయిట్లులికిపడుచున్నావు? వట్టివెఱ్ఱిబాగులదానిని నేనేమియు నీలాటిసంగతుల నెఱుఁగను. ఏమనే నీకింతపరితాపము ?

సాత్రా-మంజువాణీ! నేనీపరితాపములో బ్రతుకుటదుర్లభమే

మంజు-అయ్యో! నేనిప్పుడేమిచేయుదునే (తత్తరముతో కదళికా పత్రాదికంబులఁగొని వచ్చి) భర్తృదారికా! ఇదిగో యీమంచుతుంపురుల పైఁజల్లనిమ్ము గంధములందనిమ్ము శీతలమైన యీయరటాకులపైఁగప్పనిమ్ము, ఇదిగో పచ్చకర్పూరపు దుమారమూదనిమ్ము చల్లనితామరపాకు వీవెనలను వీవనిమ్ము (అట్లుచేయుచున్నది)

పాత్రా-మంజువాణీ! నిష్కారణముగా నీ వెందు కాయాసపడియెదవే. నెచ్చెలీ! యిప్పుడీ వార్తఁ దాపమినుమడియగుచున్నది.

కృష్ణ-మిత్రమా! ప్రకృతిసుకుమారమైన యీకామినీమణి శరీరమున కింత యాయాసముఁ దెచ్చి పెట్టిన యాకఠినాత్ముఁ డెవఁడో!

గీ॥ అరయ నేపుణ్యమూర్తి నా • మాక్షరములు
చెలియమదిమసి నెయ్యంపు • మొలకలయ్యె
నేమనోహరుఁడీ కామి • నీమనంబు
చూఱగొని జన్మసార్థక • స్ఫురణఁగాంచె॥

వసం-మిత్రమా! నీవుగాక మఱెవ్వరుకారుగాని తత్తరపడకు

మంజ-భర్తృదారికా! నీవు నా ప్రాణసఖివిగాన నడుగుచున్నాను. పద్మినిచేత సూర్యునివలె నీచేతఁ బ్రేమింపఁబడిన యారసికశిఖామణి యెవ్వఁడే?

పాత్రా-మంజువాణీ! అదృష్టహీనురాలనైన నేను దుర్లభజనానురక్తనై యీలాటిదురవస్థకుఁ బాలైతినిగదా

మంజ-నీకును దుర్లభుఁడైన యంతమహాపురుషుఁ డాతఁ డెవ్వఁడే?

పాత్రా-మంజువాణీ! నాకేకాదు సిద్ధవిద్యాధరాది దేవకన్యలకైనను నతఁడు దుర్లభుఁడే నే.

మంజ-అతఁ డెవ్వఁడో నా చెవిని వేయవుగా?

కృష్ణ-వసంతకా! ఎట్లయినను నాకోర్కె కడముట్టుసమయము వచ్చినది. మంజువాణి ప్రశ్నమునకీమె యేమని ప్రత్యుత్తరంబిచ్చునో

గీ॥ తత్తరపుఁ గాసమల్లాడు • చిత్తమునకు
వెలదివాక్యంబు సుధయయ్యె • విషమయగునో
దప్పివడి మిన్నుజూచు చా • తకమునోటఁ
బడునదదివానచినుకొ డే • ప్పరపుఁబిడుగొ॥

మంజ-ప్రాణసఖీ! మాటాడవేమి. నినునమ్మిన నెచ్చెలినైన నాయొద్దఁగూడ నీకు భీతి కనఁబోనేలాగే?

సాత్రా- మంజువాణీ! సిగ్గు నన్ను నోరెత్తనీయకున్నను నెట్టులో చెప్పెద
మంజు- చెప్పుము.
కృష్ణ వయస్యా! నీవు శ్రద్ధతో వినుము.
సాత్రా—

సీ॥ ఎవనిజన్మమున యా • దవవంశమఖిలైక
గణ్యమై పుణ్యావ • రేణ్యమయ్యె
నెవనిచారిత్రంబు • భవపాతకలతాల
విత్రమై భువనప • విత్రమయ్యె
నెవనిరూపము గోప • యువతీమనోభాగ
ధేయమై మునిజన • ధ్యేయమయ్యె
నెవనిశౌర్యము నిర్జ • రవిరోధికాం
తావిలాపమై త్రిజగత్క • లాపమయ్యె॥
గీ॥ చేడె రుక్మిణి యెవ్వానిఁ • జెట్టబట్టి
ధన్యయై కాంతలందు మూ • ర్ధన్యయయ్యె
ఆసొగసుగాఁడు దీనుల • కైనవాఁడు
గోపికలజోడు నామదిఁ • గొన్నవాఁడు॥

వసం- వయస్యా! విన్నావుకదా.
కృష్ణ- వసంతకా! నేను బయలుపడుట కిదియేమంచి సమయము. నీవీ యుద్యానవనద్వారమున నొక యాగారమునందాగియుండుము. లతధన్వుఁడుగాని మఱియెవ్వరుగాని వచ్చుచుండిన ముందుగా నాకుఁదెలియఁజేయుము. నీవుపట్టియోటినోటివాఁడ వీరహస్యము బయలుపఱచక నోరుమూసికొనియుండుము.
వసం- ఇదిగో నేను నోరుమూసికొనియేపోవుచున్నాను. (పొదయందుదాగును)
సాత్రా- మంజువాణీ! అందరానిమ్రానిపండున కఱ్ఱుసాచి నేను పరిహాసపాత్రురాలనైతిఁగదా. లేకున్న జగన్మోహనసౌందర్యవంతుఁడయిన కృష్ణుఁడెక్కడ, నేనెక్కడనే?
కృష్ణ- (ఎదుటికివచ్చి)
మ॥ ఎవనిన్ దుర్లభుఁడంచు నెంచెదొలతాం • గీ! వాఁడె నీకై మనో,
భవసంతాపమునన్ దపించుచుఁగరున్ • భారంబుగా దీర్ఘపుం

బవళుల్ రేలునుబుచ్చుచుండెనళినీ • పత్రోల్లసచ్ఛయ్యలన్
నవనీహారపయోమిళిస్మలయజ • స్నానోపచారంబులన్ ॥

సాత్రా- (సంభ్రమమునలేచిసిగ్గుతో) మంజువాణీ! ఈతఁడు మనప్రసంగమంతయు విననేవిసెనుకాఁబోలు. (ప్రావృటీరమునమాటునడాగును)

కృష్ణ--సెచ్చెలీ! నిక్కముఅపడిసిగ్గుచేఁగలదు లేదనునట్లున్న నీయన్నుద గొంనీయాడఁ బూవుటీరమునమాటున కేలపోయెదవు? మనోహారిణీ!

చ॥ త్వరపడిపోవఁబోకు తెలి • వా! పెఱవారెవరిందు? మన్మథ
జ్వరపరితాపతప్తము భ • వత్తనువల్లిక యిప్డు పిల్లతె
మ్మెరనయినన్ సహింపదును • మీ,మరియాదలకేమి,తుమ్మెదల్
మురియుచునీముఖాబ్జమున • మూఁగును చేరకుప్రావృటీరమున్

(సమీపించి)

(స్వగతము) ఆహా! విభ్రమవిలాసకుతూహలాదియౌవనచేష్టాలలితంబయిన యీ లజ్జావతీమూర్తియిప్పుడు నామానసంబును వశీకరించ నాకర్షించుచున్నది. ఆహా! యిప్పుడీమెయందు,

మ॥ క్రమమమామూర్తివహించె హావ,మవతా • రంబెత్తి వర్తించె వి
భ్రమ మాకారముదాల్చె భావము, సురూ • పవ్యక్తమయ్యెన్ విలా
సము, మైదాల్చిచరించె లీలయని మె • చ్చన్ దాదృశంబైన యీ
కమనీయాకృతి కామసృష్టికి వలం • కారంబుగానెంచెదన్ ॥

సాత్రా—(స్వగతము) అయ్యో! ఈపాపిష్టిసిగ్గుచేఁ బ్రియునితో నోరారమాటలాడుటకుఁగాని కన్నారఁజూచుటకుఁగాని శక్తురాలను గాకుంటిగదా! నేనిప్పుడు ప్రియునకేమనిప్రత్యుత్తరంబిచ్చిన బాగుండును. ఇట్లనిచూచెదను. (ప్రకాశముగా) మంజువాణీ! ఇదియేమిటే పట్టపుదేవియైన రుక్మిణియందు బద్ధానురక్తమైనతనమనస్సును నానిమిత్తమున నీతఁడెందుకునాయాశపెట్టుకొనవలయునే?

మంజ—ఏమోనే! నాకీలాటిసంగతులు తెలియవే (పోవుచున్నాను)

సాత్రా—మంజువాణీ! నేనునువచ్చుచున్నాను. [పోఁబోవ]

కృ—చెచ్చెరీ! అలాగైన నేనును విశ్రమించికొని రావలసినదే [చేయి పట్టుకొనును.]

సాత్రా—[చేయి విడిచి యావలఁ బోవును] వల్లవీపల్లవా! విశ్రమించికొనియున్న యన్నుమిన్నలు వేనవేలున్నారు.

కృ—దేవీ! వారందఱికి నీవగ్రగణ్యవయ్యెదవు. అదియునుంగాక, పుష్పబాణుని జయింపఁ నీవు లేక యెందఱున్న నేమి ప్రయోజనము చూడు,

మ॥ కలికుంజూపులఁ దూపులన్ బొమల సిం • గారంబునన్ జాపమున్
జలుగుం బల్కులఁ జల్కరాయరదమున్ • శృంగార వేణీరుచిన్
గలితజ్యాలతికన్ జయించి, సుమబా • ణ ప్రాజ్యసామ్రాజ్య ని
స్తులభోగంబులఁ దేల్ప నీకొలఁది యిం • తుల్లేరు నాకెవ్వరున్ ॥

సాత్రా—కాముకా! నీవంటి రసికులైన పురుషులు మావంటి ముగ్ధాంగనల నీలాటిపలుకులచేతనే లోఁబఱచుకొందురు.

గీ॥ పదుగురిల్లాండ్రతో వేగ • వలయు భర్త
యింపు నయగారముల మొగ • మిచ్చకముల
నెవతె నెటుదేర్పవలయునో • యెఱుఁగఁ డేని
క్షణము నెగ్గించుకొనలేఁడు • కాపురంబు ॥

కృ—మానినీ! ఏమి నీవు నన్నింతను సందేహించుచున్నావుగదా. నిన్ను నేనెంతటి యసామాన్యప్రతిపత్తిచేఁ జూచెదనో నీవెఱుంగఁగలవు. విశేషించి,

మ॥ తరుణీ! నిన్ విధినాశిపోశమిని వా • క్స్థానంబునందుంతునో
మునివిద్వేషిసిరిన్ బలేశ నిను నురో • భూమిన్ బ్రతిష్ఠింతునో
హరుఁడా పార్వతినెట్లొ యట్లినిను న • ర్ధాంగంబునన్ దాల్తునో
త్వరలోఁ జూచెదవేల నేఁదఱిమి చె • ప్పన్ ముందుగా మానినీ! ॥

అన్నుమిన్నా! ఇప్పటికైన నన్ను గన్నెత్తిచూడుము.

సాత్రా—ప్రియా! నేను స్వతంత్రురాలను కానుగదా. మాతండ్రి మామినతండ్రి కారణమునఁ గోలుపోయిన శ్యమంతకమాణిక్యం బేలాగునైన సంగ్రహించి తెచ్చి నాతండ్రి

చ్చినయంతనయేం జక్కఁబడుదును. కరుణించి తదన్వేషణమునకై త్వరపడి యేగి తె
చ్చి నన్ననుగ్రహింపవలయును.

కృ—దీనికా నీవుసందేహించుచున్నావు. దేవీ! నీవు మేరువను దెమ్మన్నను నేను తేకుం
దునా? ఇంక విచారంబుమానుము,

* మణిగణనికరవృత్తము *

మతివెతవిడువుము • మణి వెదకి జగ
త్రితయమునను నెల • దినముల మితిలోఁ
జతురతఁబడసి యొ • సఁగి వినుమిఁక నీ
పితరునిమతిదని • పెదగుణవతిరో! ॥

సాత్రా—ప్రియా! అలాగైనఁ ద్వరపడుము. నన్నుమాత్రము మఱవకుండుటకీహారమునీ
యొద్దనుంచికొమ్ము.

శా॥ మారాగ్నిన్ వెగఁ గ్రాగి నీలమణిదా • మంబైన ముక్తామణీ
హారంబియ్యది నీకొసంగెద ననుం • గా! నామచిత్తంబుతో
నేరాత్రింబుననుండినన్ మఱతు సు • మ్మో నన్ను! నీరాకకు
న్నేరాసన్ దివసంబులన్ క్షణములన్ • లెక్కించుచుందున్ బ్రియా! ॥

[హారమిచ్చుచున్నది.]

కృ—దేవీ! ఇది కామదేవునిప్రసాదముగావునఁ గన్నులఁ నద్దికొనియెద. (అట్లొనర్చి)
ఈశ్వరీ! ముక్తామణీమాలికా! నీవుగదా యింత మాయనురాగలతికుఁ ఒక్కని
దోహదంబిచ్చి వృద్ధిపొందింపఁజాలినదానవు. మాకు నీయట్టియాప్తబంధువు
లింకలేరు.

మ॥ రమణీరత్నము నీయెడన్ గల గుణ • ప్రాశస్త్యముం జేసి తాఁ
గమనీయస్తనసీమమై లసదలం • కారంబుగా నిన్నుదా
ల్చిమనంబిచ్చి ప్రియాళివంచు నినుబం చెన్ • స్వప్రియున్ గూర్ప ను
త్తమముక్తామణిమాలికా! యిఁకను దౌ • త్యంబెట్లు గావించెదో॥

హుంజా—[అవ్వలనుండి] భర్తృదారికా! త్వరపడుము; త్వరపడుము. సాయంకాలమ
గుచున్నది. చూడు;

గీ॥ తరువిడిచి నూత్నపద్మినిఁ • దవిలినట్టి
పెనిమిటియిఁకనుండు వచ్చినఁ • గని యసూయఁ
గోపరక్తిమచే నెదు • రొక్కనియె నతని
నపరకాంత యదేచూడు • మంబుజాక్షి! ॥

సాత్రా—ప్రియుఁడా! అలాగైన నేత్వరపడవలయు.

కృ—నేనును త్వరపడుచునేయున్నాను.

(పిమ్మట మదనికతో రుక్మిణిప్రవేశించుచున్నది.)

మద—అమ్మా! రుక్మిణీ! ఈయుద్యానవనముఁదప్పక నెన్నదొంగను నేఁబట్టి నీకీయఁగలను గమ్మ. [అని నడుచుచు] ఇదుగో గర్భాతురుఁడైన వసంతకుఁడు బావురుబిల్లివలె నీపొదలోఁదాగియున్నాఁడు. వీనినదలించి వృత్తాంతమరయుదము

రుక్మి—ఎక్కడెక్కడ [అని సమీపించును.]

వసం—[తనలో] అయ్యో! నేనిప్పుడు చావనేవచ్చితిని.

మద—దేవీ! ముందు నీవు వీనిపై నాగ్రహింపకుము. నేను మెల్లమెల్లఁగాఁ గృష్ణుని సమాచారమంతయు వీనిచేతఁ దేలించెదను. [ప్రకాశముగా] అయ్యా! వసంతకా! నీకు నోటిమీఁదికిఁ జేయివచ్చినదేమి?

వసం—[పొమ్మని చేతితో సైగచేయుచున్నాఁడు.]

మద—అయ్యో! పాపము బ్రాహ్మణుఁడా! నీకీమూఁగతనమెప్పుడువచ్చినది?

వసం—ఏమే! తొత్తుకూఁతురా! నేను మూఁగవాఁడనా?

మద—ఇప్పుడు కావుగాని నోరెందుకుమూసుకొంటివి? ఎవ్వరు నీమూతిపైఁదన్నినారు?

వసం—ఆ! గోపాలకృష్ణుని వేడుకచెలికాఁడనైన నన్నెవ్వఁడే మూతిపైఁదన్నువాఁడు?

మద—మఱియేమియులేక యీనోరుమూసికొనుట యెందుకు?

వసం—మాయమన్న గుప్తముగానుండవలసిన రహస్య మొక్కటి తెఱవఁబడిన పంజరములోనుండి చిలుకవలె నానోటనుండి యెగిరిపోవునుగనుక.

మద—అట్లయిన నీవిప్పుడు నోరుతెఱచియే మాట్లాడుచున్నావుగదా?

వసం—లేదు; లేదు. ఇదిగో మూసికొనుచున్నాను. [అని నోరుమూసికొనును.]

మద—ఇదుగో తెలిచితిని చూడు. [అని చేతిపైఁగొట్టును.]

సూత్ర— అయ్యా! [illegible]! ఇప్పుడు నీవు [illegible] ధర్మముగా [illegible]
[illegible]మును [illegible] దుఃఖభాజనముగా [illegible].

శత--- వెచ్చెరీ! నీకేమిటి నాయంతయాని నీజీవనము సుఖభాజనమగు? అయ్యో! నీకెక్కడి సాహసము?

మ॥ అలరుం గ్రొవ్వాయుము చేటఁ ద్రోసి, యుత్సాహ • ఖ్యానందమున్ ద్రోసి నె
చ్చెలిపింపుం బెడఁ బాపి, కన్నకడుపు • న్ంతాపితిన్ జేసి నీ
చెలిమిం గోరి తపించు నా బ్రదుకు గా • సిం జేసి యేమంచుఁ దో
య్యాలి! పిట్టువినోపకోఁగ నడంగితా • హా! మొఱఁగ న్యాయ్యావే॥

సాత్రా--- అన్నా! శతధన్వ! నాప్రోకసు గాకుము.

చ॥ ఎఱుఁగుదు నీమనోవికృతి • నీవు నెంతు గుఱు నా మనః ప్రీతిన్
దలఁచిన నేమిలాభము న్నృ • ధామురి పతుననుహింసఁ బోకు నా
కొఱకు; మదీయమానసము • గోపికకోడురి యంతె కూర్మికై
మఱలదు నాకు నన్నవసు • మారుఁ డిక నిండుతలావు మాను వీరా!

శత--- కామినీ! నీవు గొప్పగాఁ బెడఁ ద్రోసిర క్రొక్కు మన్నావు నిన్నుని మోహావేశమున నాడినమాటలు గావు నీవు నేనింపు చెప్పుమంటిని. కృష్ణుని నమ్మి నీవెంతగా దగ్గ్రాంతిపడించి యున్నావు గాని వానిపడనడి సుఖముగ నంపవలెను; మానుము.

సీ॥ అరయఁగ నెవ్వాఁడు • యావాఁడు కొఁకి పంకి?
సుళ్లిన్నయనువాని • యుక్కదర్లు
తనవారు నావారు • లనియెక్కడిది నాన?
కదఱుగా నేగ • రితవాఁడు
అచ్చుగనెకగుణా • శ్రావాఁడు? కవగుణా
బులగుణాంబుల కెక్క • లలి జరించు
ఉపమింపనెకకులం • బున్నదె? కడజాతి
మొంగిలి కేనియు • నేఁపుడఁడు

గీ॥ చక్కఁదన మెన్ను డినుఁటన్న • నక్కరూపు
చండిమేర్పడు నేవాని • యందుఁ బోల్ప?
గోల! సీవిట్టినామరూ • పాలు లేని
పెనఁగుపలచిలి పిపియేమి • పెట్టి చస్తువు?!

సాత్రా--- ఛీ! ఛీ! కృష్ణదూషణమొనరించు నీముఖము జూడఁగూడదు పొమ్ము.

శత--- ఓసియజ్ఞానురాలా! ఎందుకై నాపై నీకీయసూయ? నిన్ను బాడిన నీకు నిష్ఠురమాఁగాని,

ఉ॥ నాతిరో! కాటుకమబ్బువలె • నల్లఁగ లేననియా? పదారువేల్
వ్రేతలఁ గోడవేసెదుప • విత్తుఁడగాననియా? మఱెందుకీ
మూతిబిగింపు నన్నునిన? • ముద్దియ! నీకల వెన్నదొంగయే
తాతల నాఁటిచుట్టము సు • తా శతధన్వుఁడుగాక పోయెనే?॥

సత్రా— అయ్యా! శతధన్వీ! నీవైనా కేటియనూయ? నీవు పాతాస్స నవున్నవాఁడవై యుందుకొమ్ము; అయినను [illegible]గాక కృష్ణునియందు బద్ధానురాగనగుటకుఁ గారణముఁ జెప్పవలెను [illegible] చూడుము,

చ॥ [illegible]గి మొగముఁ [illegible] • [illegible]యజమిత్రుసిదోసమే మొయిం
పుగ [illegible] • [illegible]
[illegible] ప్రియుఁ [illegible] • [illegible] కారణాబుగాఁ
దగులు; ననన్య వేద్య [illegible] • [illegible]ము [illegible]నెఱుంగు సుర్మతీ!॥
మఱియు.

గీ॥ చక్క [illegible] • [illegible] సత్వముంగాదు
కులము [illegible] • [illegible]గాదు
[illegible] • [illegible] కుసుమూలంబు
జ[illegible]! [illegible] • జన్మకృతము॥

శత— ఏమీ నేను [illegible] దు[illegible]నా? నీవు సన్మతివా? కానీ యిప్పుడేల? నీవావెఱ్ఱి [illegible] గాపురము [illegible] నేఁజూడక పోవుదువా? అయ్యో! ఆభోగ [illegible]? [illegible] కట్టికొమ్ము,

సీ॥ చలిదిచిక్కం [illegible] • [illegible]
కానలోఁబసులను • గాయవచ్చు
ఊహూ "[illegible]కుగుప • లోయమ్మకొను" [illegible]
[illegible] బెట్టి • కులుకవచ్చు
పదియారులు వేలస • పతులలో [illegible]
ముచ్చ[illegible] • బుచ్చవచ్చు
మా[illegible] • [illegible]చి తెచ్చిన
గడుసు [illegible]విల్లు • గడుపవచ్చు

ఆ॥ వె॥ ఇన్ని సిరులకేమి • యింతటనంతట
గొల్లవారియింటి • కోడలవని
అవని లోకులెల్ల • ననుకొన్న దేచాలు
నన్ను వాసినీకు • నన్నుమిన్న!

సాత్రా— ఛీ! ఛీ! మూఢమతీ! పరనిందాపరాయణా! అనేకగుణసంపన్నుండును భగవంతుండునగు కృష్ణుని దొంగయనిదూషించుటకు నీవా! ఆ! మహానుభావునిమహిమం బేమెఱుంగుదువు? చూడు,

సీ॥ ఘనయోగిజనమనో • ధనముముచ్చిలియెంతు
దొరకకున్నాడుగద • దొంగయతండు
ముక్తికాంతామణీ • సత్త్వశాలులకున్
వెనఁబడఁజూపెడుపెద్ద • విటుఁడతండు
పలువరాక్షసి • పసులమునదలించి
ఘనతఁజెందినమాన • గోపుఁడతండు
వసుమతియనుగోవు • వలన ధర్మంబులన్
పాలుఁబిండెడుగొల్లఁ • వాఁడతండు
గీ॥ అన్నిగుణములతోనిండి • యున్నవాఁడు
గుణములకతీతుఁడైవెల • గొన్నవాఁడు
వెడఁగ! నీవేల నెఱిఁగెదె • వెన్నునివిధము
దొంగలకుదొంగ దొరలకు • దొరయతండు॥

శత— ప్రేమాధిక్యముచేఁగృష్ణుని భగవంతుఁడని యెన్నెనిఁజెప్పుచున్నావు చూడు,
గీ॥ తనకుఁబ్రియమగునాదానంబు • ననుకొనుచు
యెంతయుండినఁగనఁబడు • నింతచోటి
చంద్రభానునిలోనివె • చ్చాదనంబు
కలువకేకాక నలినికిఁ • గానఁబడునె?

సాత్రా— నిజమే కనఁబడదు కావుననే,
మ॥ అసియాసంపదఁబోకు నావలన నీ • కాపదలో సుఖసౌఖ్యమే
ర్పడ దన్యోన్యము చిత్తముల్గలిసి నే • రిత్తగిరమ్ముల్గన్నయ
ప్పుడు సంసారము రక్తిగాని పెడమో • మున్బెట్టునాతోడ నీ
కమునైనన్ బదిసాగునే? పడకపా • న్పైనున్న వేఘాపనే?!

శర—కాంతా! నీకింత యిమూఢప్రచారమేల. నీకిం కాలిమి...నట్లు నాయంతవాఁడు నిన్ను పేటించు పని... ...దొంగ పరికించువున్నాఁవు. ఏల నిష్కారణముగాఁ జెడిపోయెదవు?

మ॥ ననభోగముల్నాది వేలు నీకుఁ గను స • న్నార్ దాస్యముల్ సల్ప మ
న్ననసేగించిన నీటుదాటక త్వదా • జ్ఞల్ నేను సాగింప నా
ధనముల్ ప్రాణము నీయధీనముగ ర • త్నస్వర్ణ సౌధంబులం
దనుభోగింతువు నన్వరించిన నన • న్యాయత్తభోగంబులన్

సా—అన్నా! యేమిటిమాటలాడెదవు? నీకంతకంతకు నీమూర్ఖతను బయలువేసి కొనుచున్నావు నీకు యుక్తాయుక్తజ్ఞానము భగవంతుఁడెల్లప్రసాదింపఁడయ్యె?

శా॥ స్వాంతంబింతకుమున్నె యొక్కనిపయిన్ • హత్తించియున్నట్టి శు
ద్ధాంత స్త్రీ బలవంత పెట్టి యిటులా • ద్ధాంతంబుగావింతె? నా
యంతర్వృత్తి...విరుద్ధముగ నీ • యైశ్వర్యమూహించి నీ
పొంతన్ జేరినమాత్ర మెంతటిసుఖం • బుంగాంతు నాచెంతలన్

ఉ॥ మాటికి భోగభాగ్యముల • మాటఁ దలంతువు; మాధవుంగు నీ
పాటియురాకయున్నె విధి • వంబున రాఁడనుకొమ్ము భాగ్యపుం
గోటికి బాయమొక్కనికి? • ...పిన్నటికొ
బోటికి గాక యివిభవ • పుంగొడవల్కు లకన్య కేటికిన్ ?

ఇంక నీ వెడగుంపోక పల మానుము,

సీ॥ విపుల ధనవంతుఁడైన ప • ట్నేదమైన
రూపవంతుండమైనఁ గు • రూపియైన
కృష్ణునిందక్క నన్యున • రింపఁబోను
అతనితో గంజమైనఁ గా • యనము నాకు

ఇట్టి నావ మోనిశ్చయము బ్రహ్మదులుం ద్రిప్ప నేరరు నీవింక నావలకుంబొమ్ము

శర—ఛీ ఛీ! యెంతచెప్పినను నీదాగగయ్యాళితనము మానవైతివి. నీవు మోనిశ్చయము బ్రహ్మదులుం ద్రిప్పనేరరుగా? ఎట్లు దిరుగదో మంచెద సామవాక్యముల నీ వశంబుఁ జేకొనుట లెస్సయని యింతదనుకఁ బెనంగితిగాని యిప్పుడు నిన్నెత్తి

కావిపోయిన నీకెక్కడ దిక్కున్నది! ఇంక నీయందు దండోపాయమే ప్రయోగింపవలయు.

సాత్రా—ఏమి శతధన్వీ! నీకింతటి దుర్మతము పుట్టుటఁజూడ నీకు వినాశకాల మాపన్నమైనట్లున్నది. అకటకటా!

చ॥ మతకరి! నేఁటికెంత మతి • మాలిన వెంగలివైతి వన్నలా
త్కృతిగ హరించి తేనియు న • దింతు నెరింగి? ప్రతిమాలుచున్న మొ
డితనము మానవైతివి; క • డింది పనుల్ చనవింతనుండియున్
బ్రతుకుము నీకు మేల్పడిన • భార్యను గైకొని యద్దుమున్నుగన్

శత—చాలుఁజాలు నీబుద్ధులు నేను వినవక్కఱలేదు. మిత్రమా! శంబరా! నన్ను ఈ జంవెలాడికిఁ దగిన శిక్షఁగావించినఁగాని దీని దుర్మార్గము మానదు.

(శంబరుఁడు దేవిగుడినుండి ప్రవేశించును)

సాత్రా—(సంభ్రమముతో) (తనలో) అక్కటా! నిక్కముగ నొంటరిపాటున నేఁడు రాక్షసులచేఁ జిక్కితిఁగదా. ఇప్పుడు నాచేత నాయుధమున్న నీరక్కసుల నుక్కడింగించివైతుఁగదా.

శంబ—బోటీ! ఇఁక నీయాటలు సాఁగిరావు నీకిఁకఁ జివులము మానవ్య రాభూమున నీకాలికేర్పడిచిన చెఱసాలం బ్రవేశింతువుగాని.

సాత్రా—శతధన్వీ! నీవం శత్రుయామగుట నీవూహింపక దురాత్ములగు రక్కసుల దురాలోచనములం బడి చెడిపోవుచున్నావు. ఓరీ దుర్మతీ!

మ॥ పరకాంతన్ హరియించి బాగుపడె నె • వ్వాఁడింతకుం రావణా
సురవృత్తాంతము నెన్నఁడున్ వినవె యె • చ్చోటనాకు నై సుఖసం
సరణం జేటికి నెత్తిఁగట్టుకొన యు • ష్మద్వంశ విధ్వంసన
స్ఫురదుత్పాతక ధూమకేతువు నఁటం • చుం సమ్మోహస్వామమా

మ॥ హితవాలింపక రాక్షసంబె కితవా • ద్యత్రింబ్రయోగింప నెం
చివా? నేనును శస్త్రశస్త్రములవై • శేష్యంబు నెక్కింత నే
ర్చితి విల్లో కరవాలమో యొసఁగి వా • సింబోరుమా నేర్పుఁగా
వుత నాయాడుతనంబు నీమగతనం • వుంబీరముల్లోకముల్

కళ—ఏమీ! యుద్ధమునకర్తవుగా! తొండముదిరి యూసరవెల్లియైనట్లున్నది. పెట్టపెరిగి పుంజయినదే! ఎట్లూ చెప్పవు!

చ॥ వెలదిరో! యింతపాటిమగ • బీరము లెప్పుడు నేర్చినావు? గా
జులు దొడిగించుకొంచు సరి • జోటులతో నొకమూలనుండఁగా
వలసినయాఁడుపుట్టువులు • బంటుతనంబున నేఁడు వాలునున్
బలకయుఁ బూసి మేటిమగ • వారలఁ బోరికిఁ జీరుచుండ్రిగా ॥

ఏమీ! కాలమహాత్మ్యము! ఓసీ పండీ! నిన్ను ననలసిన కేమి కాలమిట్లున్నదికాని నీజెద తెంపరికిఁ జాలించి రథమెక్కుము.

సారా—ఛీఛీ పిరికిపందా! ఏమినీవు బ్రతుకు బ్రతుకుచుంటివిరా?

గీ॥ పురుషుఁడిమగవాఁడవైన తల్లి • కడుపుఁ జెఱుప
జననమొంది గడ్డాలు మీ • సాలు పెంచి
పడఁతిచే యుద్ధమునకుఁ బి • ల్వఁగఁబడియు
పందవలెయూరకుందువే • పాడుబోడువ! ॥

పోగాక స్త్రీలు యుద్ధమొనరించుట కాలమాహాత్మ్యమని యొకవాక్యములాడుచున్నావుగా విద్యాశూన్యుఁడవైన రాజపశువా! చూడు,

శా॥ విల్లుంగత్తియుఁ జేతఁబూని సమరో • ర్వీన్ ఘోరవీరవ్రతో
ద్యల్లీలన్ విహరించి గెల్చిరిలు నెలం • తల్ శౌర్యవిద్యాది భా
స్వల్లాభంబుల స్త్రీలకేటికి బహి • ష్కారంబు? నీవంటి షం
డుల్లజ్జాత్రు పురాణపురియువతీ • దర్పోద్ధతుల్ విన్నచో ॥

మూఢుఁడా! స్త్రీజనమంతలాఘవమయ్యనేమి?

సీ॥ చండముండాది ర • క్కసకోటి నడఁపదే
యాదిశక్తిస్వరూ • పైనదుర్గ
ఖలులఁ జెక్కు జనా • ర్యాలమూపుమాపదే
వీరవ్రతాచార • విశ్వవాణి
కలిపుగ్రరాష్ట్రప్ర • భరమణింపదె విశ్వ
లాదేవికీర్తి వ • ల్లరికిఁదావి

అరిభయంకవిక్ర • మాఢ్యగాదేవప్రథ
వతియనుదింతి చె • ల్వాలవలంతి

గీ॥ సెనఁగ యెన్నటిమాటలో • తగవనేల?
ప్రమిలయనువీరకాంత యు • ష్పరికాదె?
వీరిలో నీవు చెప్పు మె • వ్వారికీష
పాటుమగి పూపుగొన్న యో • యాషదాన! ॥

శంబ—మిత్రమా! దీనికింతకంతకు మాటలు హెచ్చుచున్నవి; దీనిం బలిమిమైఁబట్టి రథంబునఁబెట్టెద. (అని సమీపింపఁబోవ)

సాత్రా—శతధన్వీ! నిరాయుధనైయుంటచే నీకింతకు వలసివచ్చె కానీ! నేనేరథము నెక్కెదను? నన్నిట్లు చెఱబట్టి నీవనుభవించు సౌఖ్యమేదియో చూచెద. ఆర్తజనపరాయణుండైన భగవంతుండు నన్ను రక్షించి తీరుచునో గాక. యిదే రథమెక్కితిని. (రథమెక్కి)

సీ॥ నాఁడుగజేంద్రు సం • త్రాణంబు సేయఁగా
నేఁడు నాకునుదోడు • నీవగాఁడె
నాఁడు రావణుఁద్రుంచ • కోసలపురినేలు
నేఁడు నాకును దోడు • నీవగాఁడె
నాఁడు పాంచాలి బ • న్నము వాపినఘనుండు
నేఁడు నాకును దోడు • నీవగాఁడె
నాఁడు రుక్మిణికి మ • న్ననఁ జూపిన మగండు
నేఁడు నాకును దోడు • నీవగాఁడె

గీ॥ ఘనత నాపన్నరక్షణా • క ప్రసిద్ధ
బద్ధకంకణుఁడైన కృ • పాపయోధి
సంతతాత్మైకచింత నా • స్వాంత, దుష్ట
పరిభవాక్రాంతనగు నాకుఁ బ్రాపుగాఁడె

శత—శంబరా! చూచెదవేమి! మఱియెవ్వరడ్డము రాకముస్నె దీనిని మధురాపురమందలి కారాగృహము చేర్పవలయును; రథముపోవనిమ్ము. (రథమునడుపుచున్నారు)

పాత్రా—

మ॥ అకటా! యెక్కడనుంటివోయదవ కృ • ష్ణా! నీసమందార! న
న్నొకనీచుండు పరాభవించునెడన • య్యో! పోవవిమ్మాయచుం జెం
తకునైనన్ జనుదేర వింతకఠిన • త్వంబూన మేలయ్య! వా •
నక నిన్నే మదినమ్మియున్నసతిలే • నష్టింబులోముంచెదే! ॥

అకటకటా! నాకింకదిక్కెవ్వరు నాయవస్థ నెవ్వరు నామనోవ్యధనకలింగింతురు?

సీ॥ గోపాలునకు నా • గోపాంగనలపై
మానము కృష్ణ నాల • మందలార!
మురళీధరునకు నా • మానసస్థ మెల్లఁ
దెల్పి రారు కో మధు • వ్రతములార!
రామానుజునకు నా • రామోదంతమెల్ల
దామను కిలుకు • చిలుకలార!
వనమాలికి నాపై • వాంఛఁ జెప్ప
సునాదమున రోహార • ద్రుమములార!

గీ॥ అరులచే [illegible] • యంగలార్చు
నాకు [illegible] • [illegible]
బాధప్రదనయ్యె [illegible] • బాధయయ్యె
కరుణ [illegible] రాదయ్యె • కర్మసాక్షి! ॥

కంబ—మిత్రమా! వాయువేగమున [illegible] మూడోలుకొనిపోయి నీవు మధురాపురమునకుం
కేరుము. (హాస్యముగా) [illegible] వసుదేవునింటికేగి పుత్రుండు రామునికిం
జింతిల్లుచుండెడు నావ్యధని [illegible] యేడ్పించివచ్చెద; నీవుపొమ్ము.

(అందఱు నిష్క్రమింతురు

ఇది చతుర్థాంకము.





సాత్రాజితీయము



పంచమాంకము.

(రంగము వసుదేవుని మందిరము)

(వసుదేవుఁడును అక్రూరుఁడును ప్రవేశించుచున్నారు)

వసు—అక్రూరుఁడా! ఇన్ని దినములయినను కృష్ణుఁడు మరలి రాకుండుటకుం గారణ మేమై యుండును? నందాదులును గృష్ణునిం జూడవలయునని యెంతో కుతూహలపడుచున్నారని నిన్ననే బృందావనమునుండి వర్తమానము వచ్చినది. శాత్రవభూయిష్ఠమైన ప్రదేశములఁ బెద్దవాఁడు బలరాముఁడును వెంటలేకుండఁ గొండికవాఁడిట్లు సంచరించుచు నింతకాలము గడపుటచే నాకేమియుం దోఁపకయున్నదికదా.

అక్రూ—రాజేంద్రా! కృష్ణుఁడు శ్యమంతకాన్వేషణమునకై బయలువెడలుట మీ రెఱుంగుదురుకదా. అమ్మణికై యెం దెందుఁ దిరుగుచుండెనో అమ్మహామహుఁ డెక్కడసంచరించుచున్నను నతనికేమిభయము? ధాత్రీతలంబశేషంబతనిచే నీవఱకే నిశ్శత్రవంబుగా నొనరింపఁబడినది. ఇంక శాత్రవులవలని భయ మెక్కడిది? కుఱ్ఱవాని బలపరాక్రమంబు లెఱింగియుండియు నేలభయ మొందుచున్నారు?

మ॥ శకటారిన్ దెగఁగొట్టె, నోర్చె బకునిన్ ♦ జాణూరు మర్దించె ము
ష్టికు నష్టంబొనరించె వత్సకుని నొం ♦ చెన్ జించెఁ గాళింగుఁ గ
ంసకులధ్వంస మొనర్చె నట్టితనయున్ ♦ సామాన్యుగా నెంచి మి
న్నక చింతించెదుగాని వాని కెట్లన్నా ♦ నగీను చేకూడునే?

వసు—వానికేమికీడుగాని యొందున్నాఁడో వర్తమానమైన రాకున్నదే యని దిగులొందుచున్నాను.

అక్రూ—వర్తమానమేటికి? నేఁడో రేపో యతఁడే కృతకృత్యుఁడై వచ్చును.

(భటుఁడు ప్రవేశించి) దేవా! ద్వారమునందొక యతీశ్వరుఁడు వేచియున్నాఁడు.

వసు—అక్రూరుఁడా! ఆమహామహుని మనము ప్రత్యుత్థానము చేసి పిలుచుకొని రత్తము రమ్ము. (అని ద్వారముకడకుఁ బోవుదురు. పిమ్మట కపటయతి ప్రవేశించును)

యతి—ఆహా! మిత్రకార్యముదీర్చుటకు నేనింతవరకెన్ని పాట్లో వేసములు వేసితిని.

గీ॥ తెగువఁ గడ్డాలు మీసాలు • దీసివేసి
ఆడువేసాలతో నాట • లాడినాఁడ
మూఁతి కడ్డముగా గడ్డ • మూఁత జేసి
మొండి సన్న్యాసి కపటవ్రతి • దండినైతి ॥

ఎన్నిపాట్లుపడినను కార్యము సానుకూల్యమైనచో సంతసించియుండుదు. కార్యమనుకూలపడక యేమి మణిం గొనింపక పోయినను సాత్రాజితినిహరించి శతధన్వునిచేత నుంచితి. నా కృష్ణునకెట్లును మణిలభింపదు. లభించినను వానికాకన్యం దక్కఁబోదు. కృష్ణుఁడింకను మగలిరాలేదని తెలిసినది. వాఁడువచ్చువంతలో వసుదేవాదులకొక దుర్వార్తం దెలిపి బలరామాదులతో వసుదేవుఁడు చిచ్చురుమనట్లు చేసెదను. పిమ్మట నను మహాయోగిగనకృష్ణుని సమాదరముగాఁ దోడ్కొనిపోయి జేర్చెద. అప్పుడాగిరా కంసుని ఋణము దీర్చినవాఁడనౌదు.

వసు—యతిసంగ్రామణీ! నమస్కారము. దేవా యాసనంబలంకరింపుఁడు

యతి—మీరును మీ హితంబులుఁగూరుచుండుఁడు

వసు—చిత్తము మునీంద్రా! తామెందుండి యిందులకేతెంచితిరి? మీవంటిమహానుభావు లగుట మీదివ్యమహాత్మ్యమునకు మేరయుండఁబోదు. ఏమైనను,

శా॥ ధన్యంబయ్యె గృహంబు, జన్మముకృతా • ర్థంబయ్యె, మూర్ధంబు స
న్మాన్యంబయ్యె భవత్పదాంబుజ రజో • న్యాసంబునన్ మౌనిమూ
ర్ధన్యా! త్వాదృశ యోగివర్యుల సప • ర్యాలబ్ధి మావంటిసా
మాన్యప్రాణులకుం లభించెను తలఁగ • న్వంబున్యా మింకేమనన్ ॥

యతి—(స్వగతము) ఆహా! పుణ్యము చెప్పవలసినదేమి స్వర్గసుఖమే చేకూరనున్నదిగదా. (ప్రకాశముగా) రాజచంద్రా! నీయుపచారవాక్యములకెంతయు సంతసించితి కాని నీవంటి సంపన్నగృహస్థునకు నానోటిమీఁదుగా నొక దుర్వార్త చెప్పవలసివచ్చినందులకు నేను లోలోఁ గృశించుచున్నాను.

వసు—యోగివరా! దుర్వార్త యెవ్వరివిషయమున?

యతి—ఎవరివిషయమో ... నింత చింత యెందులకు? మనకృష్ణునివిషయమే

వసు—అయ్యో! మునీంద్రా! మాకృష్ణుని కేమికీడుమూడినది?

యతి—ఏకీడుమూడిన మన మేమిచేయఁగలము? మాడు,

మ॥ ధరఁబుట్టంగొందినప్రాణికెక్కడిసి చిర • త్వంబాయువుల్ దీరఁ జ
త్తురు వేఱొక్కెడఁబుట్టుచుందురు రలం • తుల్యాధులై మోహసం
సరణభ్రాంతి సతీసుతాలయ దురా • శఁజిక్కి దుఃఖాతురో
క్కరిపై యొక్కరుప్రాజ్ఞులెంచెదరు దుః • ఖంబుల్ సుఖంబొక్కమై

వసు—యోగివరా! ఎందులకీ వేదాంతములు?

యతి—పుత్రవియోగ దుఃఖోపశమనమునకు

అక్రూ—మునీంద్రా! పుత్రవియోగదుఃఖ మెవ్వరికి?

యతి—ఈదేవకీ వసుదేవులకు

వసు—హా కృష్ణా (మూర్ఛిల్లును)

(దేవకి ప్రవేశించి) అక్రూరుఁడా! ఏమి యప్రియము!

అక్రూ—అయ్యో! ఇంకేమున్నది. ప్రపంచమే మునిగిపోయినది.

వసు—హా కృష్ణా! హా! బలానుజా! హా! యదుకులధురంధరా! హా! యశోదా కిశోరా! హా! పాండవపక్షపాతీ! హా! శకటాసురభంజనా! హా! వేణు నాద విశారదా! హా భువనైక మోహన? (మూర్ఛిల్లును)

దేవకి—కొడుకా! నేను చావ నేవచ్చితిని (మూర్ఛిల్లును)

అక్రూ—అయ్యో! అంతబలపరాక్రమశాలియైన కృష్ణుఁడెవ్వనిచే వధింపఁబడియె?

వసు—మునీంద్రా! నాకుమారునకు మారకుండైన యాక్రూరుఁడెవ్వఁడో సెలవిందు?

యతి—మణి నన్వేషింపఁబోయిన నీకుమారునిఁగంసమిత్రుండగు శంబరాసురుఁడు పట్టి వధించినాఁడు.

దేవకి—హా! బిడ్డా! కన్నకాన్పులన్నియు నాకంసునిపాట్టఁబెట్టి నిన్నొకనినైన మిగిల్చికొంటి ననుకొంటిగదరా తండ్రీ! దైవమునిన్నుగూడ మాకడఁజేసెనే

వసు—అక్కటా! ఎంత వైపరీత్యము సంభవించెను.

మ॥ బకచాణూరక ముష్టికాదిరిపు సంహా • రోగ్ర బాహాబల
ప్రకటుండౌ సుతుఁడొక్క శంబరునిచేఁ • బ్రాణంబుకోల్పోక, సిం
హకిశోరంబును గుక్క చంపుటయె త • థ్యంబింత ప్రారబ్ధమా
అకటా! దేవకికన్న కాన్పులిటుల • న్యాయంబులై పోవునే!

అక్రూ—అకటకటా! ఈఘోరవార్తవిని మందభాగ్యురాలగు రుక్మిణియిఁకేమిబ్రతుకఁ గలదు! అయ్యో! నేఁటితో యాదవవంశమంతయు నస్తమింపవలసిన దుర్యోగము సంభవించెనుగదా.

దేవకి—అయ్యో! అక్రూరుఁడా! ఇంకఁ గోడలు రుక్మిణి బ్రతుకుట యెక్కడిమాట?

రుక్మి—(ఆతురతతోఁ బ్రవేశించి) ఏమిసంభవించినది?

వసు—కుమారీ! ఇంకేమున్నది,

సీ॥ భాగ్యహీనయగుదే • వకి యెన్మిదవకాన్పు
యాదవాన్వయ భూరు • హాంకురంబు
పడతి యశోదకే • ర్పడిన నోములపంట
వల్లవీ జనమనో • వల్లభుండు
కంసాది ఘోరరా • క్షస వీరసంహారి
నిరత బృందావనాం • తరవిహారి
కాళీయఫణిఫణా • గ్రముల నట్టువకాఁడు
గోరక్షణము సల్పు • గొల్లవాఁడు
గీ॥ మకరకుండలమండన • మండితుండు
వేణుగానసుధారస • విశ్రుతుండు
నాకుమారుండు నీమనో • నాయకుండు
భూమిపై లేఁడు మాయమై • పోయినాఁడు.

రుక్మి—హా జీవితేశ్వరా! హా భువనమోహన (మూర్ఛిల్లును)

దేవ—అయ్యో! కోడలా! మాకన్నులయెదుటనే నీకింతటి యవస్థసంభవించెనే. అమ్మా! నిన్ను నేనేమని యూరడింతు?

వసు—హా కృష్ణా! ఏండ్లుగడచి చీకులమై త్వదేకశరణ్యులమై జీవించుచున్న నీజననీ జనకులగు మాకును నిన్నుగా కితరుని వరింపనని పట్టుపట్టి నీయండఁజేరిన యీ

నీస్వయంవరకథువును రుక్మిణికిని నేఁడాఱిఁ బోయితివి? తండ్రీ! నీకుఁ బెనుమృత్యువుగా నా కంబరుం డెక్కడ దాఁపరించె? నాయనా!

మ॥ అవినీతిన్ కరపాదబంధములఁగా • రాగారమందుంచి మ
మ్మవిధిన్ బెట్టిన కంసునిన్ దునిమి మా • ప్రాణంబులన్ నిల్పినాఁ
డవు; ఘోరంబుగ నీదురంతమును గూ • డన్ గంటిమద్దాన, నెం
త విరుద్ధంపుటవస్థకై మనిపెఁ బు • త్రా దైవ మిాచీకులన్॥

రుక్మి—హా జీవితేశ్వరా! భువనైకవిక్రమ కళాధురంధరుండవగు నీవు నేఁటికొక నీచ రాక్షసునిచే నంతమొందుట నాదురదృష్టముగాక మరేమున్నది? హా! ప్రాణపతీ! నన్ను బరిణయంబగునాఁడు శిశుపాలాది శూరులఁ బెక్కండ్ర నుక్కడంచిన నీబాహుశౌర్యము నేఁడేమైనది? జనకునకు ననిష్టమైనను సోదరున కసమ్మతమైనను నిన్ను గాక నన్యునివరింపనని పట్టుపట్టి తుట్టతుదకు నిన్నే పెండ్లియాడిన యీరుక్మిణి కింతలోనిట్టియిక్కట్టుసంభవించునే?హా! హృదయేశ్వరా! నిన్ననుసరించి చిత్తము భవదాయత్తంబొనరించికొనిన యిల్లాలిఁ దెగనాడఁ జనునే? హా కృష్ణా! వాసుదేవా!

ఉ॥ ఏగతి నన్నుగాసెదు హృ • దీశ్వర! నీవెటకేగుచుండినన్
నీవెనువెంటనే నడుచు • నీడను నన్నెడబాప నేరికో?
పావనశీలయౌ సతికి • భర్తృవియోగమదేడ? చిత్తరా
జీవము నీయెడన్ నిలిచె • ఛీ!తనువేటి కిదే త్యజించెదన్.

దేవకి—బిడ్డా! రుక్మిణీ! నీవేత్రోవఁబట్టెదవో నేనును నాత్రోవనే యనుసరించెదను.

వసు—కుమారీ! ఈఁడిల్లును నీదుఃఖమునకిఁక మేర యెక్కడిది? నాయనా! కృష్ణా! ఎంతకష్టము తెచ్చిపెట్టితివోయీ

చ॥ చుఱచుఱఁగాల్చు నీకడుపు • శోకముచేతనె చచ్చుచుండఁగాఁ
బురపుర నీవియోగమునఁ • బొక్కుచుఁగన్నన బాష్పపూరముల్
గురియుచు నేన్చు నీయనుఁగు • కోడలిదుఃఖముగూడ నయ్యయో
కటకట అంపమై కడుపుఁ • గండలఁగోయుచునుండెఁ బుత్రకా!

నాయనా! ఇంతదురంతమైన దుఃఖమున దినదినము కృశించి చచ్చుటకన్న నిప్పుడె మేమందఱ మగ్నిముఖంబునఁ బ్రాణపరిత్యాగంబొనర్చికొనుటయె మేలుకా దే

యతి—రాజా! గోత్రపవిత్రుండగునట్టి పుత్రుండు గతించిన వెనుక మాకింకను నీశరీరములతో నేమిపని? మేము నీసాహసకర్మంబులఁ జూడఁజాలము కానఁ బో యెదము (స్వగతము) నేఁటితో నీయాదవవంశమంతయు నంతమొందఁగలదు నన్నెవ్వరు గుర్తింపకమున్న నేనిక్కడనుండి వెడలిపోవుట మంచిది.

(నిష్క్రమించును)

అక్రూ—(స్వగతము) దుఃఖోపశమన వాక్యంబులాడక యీమహానియు నీవసుదేవుని సాహసకర్మంబులకుఁ బ్రోత్సాహము చేసిపోయెఁగదా. అయ్యో! యదువంశంబు నేఁటితోఁ బేరు మాసిపోవలెనా! (ప్రకాశముగా) రాజేంద్రా! ఈదుఃఖము తలంచికొన్నచో మేరయేలేమ ఇందొకరు చెప్పవలసినదేమున్నది? మీదుఃఖము మీరే యుపశమించుకొని పంచభాగ్యగాత్రైనదేవకీదేవిగారినూరడింపుఁడు.

దేవ—అయ్యో! అక్రూరుఁడా! ఇంక నాకెక్కడి యూఁటు?

వసు—అయ్యో! ఇంకెక్కడిశాంతి. అట్టికొడుకేనాఁటికైనను అపుడు వచ్చునఁటోయి?

మ॥ లలితంపుంజిఱునవ్వు వెన్నెలలఁజి • ల్కుంజాలు నామోము జా
బిలియందంబు, దయామరందమసృణ • స్విన్నంబులౌకన్నుఁ గ
ల్వలచెల్వంబు మహేంద్రనీలశకలా • భంబైన యామేని క్రొం
దళుకా సిద్ధపుమూర్తి యే మఱతునే • స్వర్ణైక్యమే యెన్నఁడేఁ॥

అక్రూరుఁడా! నేనుగాదు ప్రపంచమున నాతేజస్విని మఱచి పోఁగలవారెవ్వరు? అయ్యో! ఇంక లోకమునకు శోభయెక్కడిది? తండ్రీ! గోపాలకృష్ణా!

చ॥ భువనములందుఁ జక్కఁదన • పున్కి యాఁటఁకివ్రాయె గోపికా
యువతులకన్నుఁదామరల • యుత్సవముల్ సఁపోయె మానిహా
ద్భువనము లెల్ల శూన్యతను • బాడఁపోయె భవద్వియోగమె
ల్లవిధములందు లోకపు వి • లాసమె లోపముచేసె మాధవా!

అక్రూ—ఆహా! అట్టితేజోమూర్తి యస్తమింప లోకమునకు గంపెడుచీఁకటిగాక మరేమున్నది?

వసు—నాయనా! కృష్ణా! నీబ్రతుకెంతలో ముగించుకొంటివి. తండ్రీ! విచారించిచూచిన,

ఉ॥ ఎందులకై జనించితివొ • యెందులకై తనువుద్యజించితో
నందన! నీచరిత్రము వి • చారగ గన నేరికగమ్యమే మల నా

యందొక తండ్రినావివెల • యర్ల భువిపైనెటిముంచి యింతలో
నిందటకింతదుఃఖముగ • నీగతి నాఅడివ్రాయితో సుతా!

చ॥ బ్రతికిన నాళ్లునాళులు ప్ర • పంచమునందతిలోక వర్తనా
ద్భుత మహిమంబుచే వెలసి • పోయితి దిక్కులఁగీర్తినించి హా
సుత నినుగన్న వారికిఁక • శోకముమాత్రమెనిల్చె నింతకున్
బ్రతికిన మాయభాగ్యపరి • పాకము దూరమవంగాకిఁ కేమనన్॥

రుక్మి—మామా! ఇంకేలయాలస్యము. పూజ్యులగు నత్తగారితోఁగూడ నేనిఁకఁజి
మృతికి నాప్రియతమునిఁ గలిసికొందును. మీరునుమీయిచ్ఛవచ్చినట్లాచరింపుఁడు

వసు—హా! ఎంతఘోరము సంభవించెను. దేవీ! దేవకీ! నీవెంతటియదృష్టహీనురాలవు.

క॥ కడుపెను సంతానము గన నే
ర్పడియెన్ మది నీకు గొడ్డు • రాలితనంబే
పొడుగునఁ బొగిలెగయుచు నీ
కడుపు దహించుచునె యుండెఁగా నిప్పటికిన్॥

హా! తండ్రీ! హా యశోదాకిశోరా!

చ॥ కడుపునఁగాంచుటే తడవు • గాఁ గసికందుని నిన్ యశోదచే
నిడితి నెలుంగ నిచ్చెనుచు • నీనియుఁ గంసునిబారికిన్ భయం
పడి యెటు సేసియున్ బ్రతికి • బాగుగ నుండినఁజాలు మంచవుం
దొమగుల్లైన మాకుఁ దిల • తోయములిత్తువఁటంచు నమ్మఁగాఁ
గడకిటు నీకె మేము కొన • గా! విడచుంటిమి బాష్పపూరముల్॥

అయ్యో! ఈఘోరవార్త బృందావనమునందలి నందాదులును బలరాముఁడును విన్న
నేమగుదురో. హాయన్నా! బలరామా! నాప్రారబ్ధమున నీవు నీతమ్మునికి సహా
యముగుట కాతని వెంటనుండమి తటస్థించినదే.

(పిమ్మట బలరామ సాత్యకులు ప్రవేశింతురు)

బల—పూజ్యులగు నందాదుల సందర్శింప బృందావనమునకేగి నేఁటికి నాల్గుదినములయి
నది. శ్యమంతకాన్వేషణంబునకై యేగినతమ్ముఁడింకను రాఁడుండునా? వానిం
జూడ నానేత్రములు త్వరపడుచున్నవి. తమ్ముఁడా! సాత్యకీ! ముందుఁ గృ
ష్ణునిరాక నరయుదము రమ్ము. (అని హజారపు ద్వారము ప్రవేశించి)

తమ్ముఁడా! ఏమిది నేఁడు నగరంతయుఁ జిన్నవోయి చెన్నుతఱిగి యున్నది. పరిజనుఁడెవ్వఁడును ద్వారముకడ లేకుండుటకుఁ గతమేమి? అదియుఁగాక,

సీ॥ వినఁబడదేమి యే • వేళ సందడిమ్రోఁగు
వీణామృదంగ ని • క్వాణనంబు
కనఁబడదేమి కా • న్కలఁబట్టి పడిపాచుఁ
గాచు సామంత భూ • కాంత వితతి
అగపడదేమి ని • త్యము హాజారము నిండు
స్వస్తివాచక వి • ప్ర సముదయంబు
పనివినకేమి త • మ్మునకు సోత్సాహులై
నారాకఁ దెలుప దౌ • వారికులును

గీ॥ అనుజ! నేఁడేమిమూడెనో • మనలఁగాంచి
పరిజనులు నించుచున్నారు • బాష్పవారి
ఎచటఁగనుగొన్న శోకమా • కృతివహించె
నల్లదే నగరునిండె హా • హారవంబు॥

సాత్య—అగ్రజా! ఏమో తెలియకున్నది? పూజ్యులైన దేవకీవసుదేవుల క్షేమమునకేమియుఁ గొఱంత లేదుకదా.

అక్రూ—బలరామసాత్యకులువచ్చుచున్నారు. వారీదుర్వార్త యిదివఱకే విన్నారు కాఁబోలు.

వసు—అయ్యో! అక్రూరుఁడా! వారి మొగము నేనెట్లు చూతును. హా! కృష్ణా!

బల—(ఆకర్ణించి) తమ్ముఁడా! సాత్యకీ! తండ్రిగారిమాటయే వినవచ్చుచున్నది. త్వరగఁ బోవుదముపద (అని దేవకీవసుదేవులకడకుఁ బోవుచున్నారు.)

వసు-దేవకి-నాయనా! బలరామా! నీతమ్ముఁడుమాయమైపోయెనుగద. (అనిమూర్ఛిల్లుదురు)

బల—అక్కటా! ఏమి యీదైన్యము. అక్రూరుఁడా! ఏమిసంభవించినది?

అక్రూ—నాయనలారా! మనకృష్ణుఁడు.........అయ్యో! ఏమని చెప్పుదును?

బల—ఏమీ! ఏమీ!

వసు—నాయనా! ఇంకేమున్నది?

మ॥ యదువంశాంకురమెవ్వఁడెవ్వఁడు త్రిలో • కానంద సంధాత దు
ర్మద కంసాద్యఖిలాసురాళి నళిసి • మత్తేభమెవ్వాఁడు నా
హృదయాభీష్టమెవండు నం కుల వ • ర్ధిష్ణుండు నాకృష్ణుఁ డీ
ముదుసళ్ళన్ దిగనాడి యక్కటకటా! • పోయెంగదా మాయనై॥

బల—ఏమిది యెక్కడకేగినాఁడు? ఎక్కడకేగినను వానికేమి భయము?

వసు—నాయనా! కంసమిత్రుండగు శంబరుఁడు నీతమ్మునివధించి మిత్రుని ఋణము దీర్చుకొన్నాఁడఁట.

బల—ఎవరు చెప్పిరి?

అక్రూ—ఒక ఋషీశ్వరుఁడు.

బల—ఎవ్వఁడా! మాయలమారిఋషి?

వసు—ఎవ్వరో నేను పేరడుగ మఱచితిని.

బల—అయ్యో! వెఱ్ఱితండ్రీ! ఎంతటి యమాయికపు వృత్తియిది. చిన్ననాఁటనుండి నీతనయుని బలపరాక్రమ క్రీడలం గన్నారఁజూచుచుండినవారు మీరిట్టియసంభావ్యపువార్త నెట్లు విశ్వసించితిరొక్కొ? బకశకటాదిరక్షోరాజులఁ జెక్కుంద్రెనుక్కడంచిన యతిలోకవిక్రమక్రీడానిబంధనుండగు నీకొడుకును నొకశంబరుఁడు గాఁడు త్రిలోకములొక్కపెట్ట నెత్తివచ్చినను నిర్జింపఁగలుగునే?

శా॥ రౌద్రస్ఫూర్తి వహించెనా? పెలుచ ను • ర్వీచక్రమల్లాడదే?
కద్రూజాతఫణాసహస్రములు వ్ర • క్కల్లాడవే? యాశాతటీ
భద్రేభంబులు క్రుంగవే? హాహా య • బ్రహ్మల్ ప్రకంపింపరే
రుద్రాక్షుద్రలలాటదృక్శిఖిశిఖా • రోషంబు చల్లారదే॥

అట్టి నాసహోదరుండగు కృష్ణుని నొక నికృష్టపు రక్కసుండా వధించువాఁడు? ఇట్టి యవివేకంపువార్త మీరందఱెట్లు విశ్వసించితిరి? చూడుఁడు,

మ॥ భువనక్షోభము పుట్టలేదు; ప్రళయాం • భోవాహముల్ భూర్యస్పృ
జ్ఞ్నవహంబుల్గురియింపలేదు భయకృ • న్నిర్ఘాతసంఘాతముల్,
రవిచంద్రగ్రహతారకల్ జలజల న్ • రాలంగలే, దూరకే
యవతారంబుదొరంగఁగృష్ణుఁడన నయ్యా! నమ్మి శోకింతువే?

సాత్య—తండ్రీ! ఈదుర్వార్త బొత్తుగా నమ్మఁదగినదికాదు. ఎవ్వఁడో క్షుద్రరాక్షసుండొక్కఁడు మిమ్ము మోసగించినాఁడు.

రుక్మి—అత్తగారూ! ఈమాట నిజమైయుండు.

దేవకి—నాయనా! నిజమేకదా?

బల—తల్లీ! ఏలదుఃఖించెదవు? నీకొడుకున కేకీడును లేదు. ఏటికీడు మూడినను దమ్మునిందెచ్చి నీయొడిఁగూర్చుండఁబెట్టకున్న నే గురుజనంబుల పాదంబుల కుం దప్పినవాఁడనగుదు. నేను బ్రతికియుండఁగా నాతమ్ముని నీడంద్రొక్కుట కునైన వేఱొక్కండు శక్తుండగునే చూడు,

శా॥ చింతుఁ గంతుహరుఁ, గృతాంతకుని శిక్షింతుఁ, బలారాతి సా
ధింతుఁ, లోకపతిఁ గలంతు, సమరబ్రహ్మాండముంబట్టి బా
ధింతుఁ, సాగరసప్తకంబు పరిశోషింతుఁ భవచ్చిత్తమొ
ప్పింతుఁ, జూడుమిదే జగత్త్రితయముం వేధాదిశత్రుఁ హరిన్॥

అక్రూరుఁడా! మందా దొంగముని యెటుపోయెనో చెప్పుము?

అక్రూ—అయ్యా! ఇప్పుడే వాఁడీశంక నేగెను.

బల—తమ్ముఁడా! సాత్యకీ! రమ్ము ఆమరాత్మునిఁబట్టికొని చేయవలసినపని చేయుదము.

సాత్య—ఇదిగో ధనుర్బాణములతో నేను సిద్ధముగా నేయున్నాను. నడువుఁడు.

(అని యిరువురు పరువునఁ బోవుదురు.)

వసు—అక్రూరుఁడా! బలరాముఁడు మిగుల తొందరవాఁడు. కోపతీవ్రమున నెవ్వరి నేమి చేయునోకదా!

అక్రూ—అయ్యా! ఎంతతొందరవాఁడైనను యుక్తాయుక్తములు విచారింపకపోఁడు. అతఁడనివట్లెవ్వఁడో రక్కసుఁడొనరించిన మోసకృత్యముగానే నాబుద్ధికిఁ బొడగట్టుచున్నది.

(పిమ్మట శంబరాసురుఁడు పరువెత్తుచుఁ బ్రవేశించుచున్నాఁడు.)

ఏటికో బలరామసాత్యకు లుద్రేకమున నాకెదురుగాఁ బరువెత్తుకొని వచ్చుచున్నారు. నేఁజేసిన మోసకృత్యము వారికిఁ దెలిసినదికాఁబోలు నేనిఁక వారికంటఁ బడితినా నాపని కున్నదే. ఇందెందైన దాగియుందు. (అని యొకమూల దాగుచుండ బలరామసాత్యకులు పరుగునఁ బ్రవేశింతురు.)

కంబ—ఎవరయ్యా! మీరు? ఎక్కడ నెవ్వరితో సంబంధములేని యలౌకికపరివ్రాజకుల నిర్బంధించుచున్నారు.

పార్శ్య—ఆహా! ఏమి తపస్తేజము గాంభీర్యమూర్తీభవించినదే.

బల--(అపహాస్యముతో)

క॥ తారుపరివ్రాజకుల
య్యా? రాజదివాణమునకు • నరుదెంచినవా

కంబ--(స్వగతము) క్షీరేకా? (ప్రకాశముగా) వారెవరో

పోరయ్యా మమ్మునజ్ఞంబోలమమీకున్

బల--ఆహా! మహానుభావులుమీరు

శా॥ వ్యాసాదుల్మిముఁబోలరే వరగ • స్వర్యభ్రాతలా యేమి తా
మీసన్న్యాసమునూనినందులకు నేఁ • డే మీకునీయైహికం
బౌసంబంధములన్నియుండొలగునే మో • తల్పా వాస్తిగదా, కాముగో
త్వేషాత్త్వాయు నవస్థయుంగడచును • త్యాగారబుల్ దూరమా॥

పార్శ్య--అగ్రజా! అక్రూరునిఁ గూడ మనవెంటఁదీసికొనివచ్చిన బాగుండునుగదా. అతఁడు మాదిరివాఁడు గాన నొంటిమునిని గుర్తింపగలుగు

(అంతట నక్రూర వసంతకులు ప్రవేశించుచున్నారు)

వసం--అక్రూరుఁడా! నీవు ముందుగఁబరుగిడి బలరామ పార్శ్యులఁ గలసికొంటివి. నే నేండ్లుగడచిన ముసలివాఁడనగుటచే నీతోఁ బరువెత్తలేను. వయసున్న దాంచె మెచ్చువద్గునేమి యమాంద్యవేళను రాజుగారి సువర్ణములోనుండు రామటం నుండవాటచే శరీరగాంభీర్యము నింతగా దగ్గలేదు.

అక్రూ--వసంతకా! ఇప్పుడును హాస్యములేనా?

వసం--నాబ్రతుకే హాస్యముకదా.

అక్రూ--(త్వరగఁ బరుగిడుచు) బలరామా! వాఁడే వాఁడే పోనీకుము.

(అనుచుఁ గలిసికొనును)

బల--అక్రూరుఁడా! ఓరీ నీకన్నా యీమహాత్ముఁడు (అని వానిఁ గొట్టుచు) కేవంచకా!

క॥ ఇప్పుడేమనివాగితిరా
కపటపుసన్యాసినీవు • గావా చెపుమా
నృపునకు వెగటుగ నేదో
విపరీతము వినిచినట్టి • పిఱికివి ఖలా!

చెప్పుము నిన్నింకవిడువను.

చ॥ వెడ వెడనీచపుంబగటి • వేసపుఁ బాండితి యెల్లఁజూపి నీ
కొమకుఁగతిం చెనంచజవ • గూతలుగూసి నృపాలుచిత్తమా
అడియొనరించి తెవ్వఁడవు • రా? అవురా! యిటువంటి మోసమా!
నడునపామింక రాజభవ • నంబునకున్ మెడగోస్తై చెడన్॥

(అని లాగుచుండ వాఁడు పెనగులాడును)

క॥ ఈనీలు గేలయింకం
బోనేర్తువె మమ్ముఁగడచి? • బుద్ధిగలిగిమా
చేనికడ నిజము చెప్పవు
వా నినువిడువనదువునమున • వా మెడఁగోఁతున్

వసం--(కజ్జతట్టుచు) అయ్యా! వానికిఁదగినశాస్త్రిగావింప బ్రాహ్మణకుమారుండనైన నే నువచ్చుచున్నాను. నీవువానినిగట్టిగాఁ బట్టికొమ్ము' అనుచుఁ బ్రవేశించి వానినిఁ దనదండముతోఁ గొట్టుచు)

క॥ భడవా! యెంతకుఁ దెగితివి
నడిపగఁటనె కన్నపెట్టు • నాలిపినిన్నా
పడవేసి కడుపు నలుగు
మ్మడికాయంబోలెఁ గోసి • మదపెదరమ్మా

(బలరామునితో) అయ్యా! ఈఋషీశ్వరులెవరో మీకెరుంగరు కాఁబోలు

బల--వసంతకా! ఎవరేమి?

వసం--శిరు శంబరఋషీశ్వరులు

సాత్య--అఁగా మాయాఋషులనియా?

వసుం--అహో! మీకింకను దెలియదయ్యెనా? వీరందఱు నన్ను మందబుద్ధియని నవ్వుచుందురుగా నేనే యిప్పుడు కుశాగ్రబుద్ధినైతిని వీరు శంబరాసురఋషీశ్వరులు ఇప్పటికైనఁ దెలిసినదా?

బల--ఏమీ! నేననుకొన్నట్లే యైనది. కంసమిత్రుఁడు శంబరుఁడా వీఁడు కంసునిపరివారములలో: జావక మిగిలినవాఁడా వీఁడు. వీనినింక నూరక పోనీయరాదు రే! శంబరా! కదలుము నేఁటితో నీయంకము ముగించు (అని లాగికొనిపోవుచున్నాడు)

వసం--ఓరీ శంబరుఁడా! నీవ్రాఁత నేఁడేమి బాగున్నదిక దురా కన్నములోఁజిక్కినపగటిదొంగవైతివి. ఓరి బానిసకొడుకా! యెన్ని వేసములు వేసితివిరా

సీ॥ కులికితివి సత్యభామవై • ◌ెలుత ◌దప
నీచపు గతి మోసిన • న్యాసివైతి
పాడుశతధన్వనయి • పాకులాడి
గోఁతఁబడితివి నేఁడు నీ • కొంపములుఁగ

ఆ! ఏమిరా మిట్టిమిట్టి చూచెదవు (బలరామునితో) ఆర్యా! వీనిని విడిచెదవు సుమీ బ్రాహ్మణహత్యయెట్లు కొనుము నాకొల్లాయిగడ్డ నిచ్చెదను వీని ముక్కలు చెక్కలు చేసి కట్టుము.

బల--ఇంక వీఁడెక్కడకుఁ బోవఁగలఁడు (అని నగరులోనికిఁ జేరుదురు)

వసు--నాయనా? వీఁడు నిజముగా దొంగయే కదా?

వసం--దొంగకాక దొరయాయేమి వీఁడు కంసునిపరివారములోని శంబరుఁడు.

వసు--ఓరి దుర్మార్గుఁడా! శంబరుఁడా! యెంత పనిచేసితివిరా?

వసం--ఏనోచిపాతరాయఁడు వచ్చినను నెత్తిమీఁది దేవతయని మీరు నమ్ముచుందురు అట్టివారే కొంపలార్పువారు అగస్త్యుఁడొకయెత్తు ఆయనకమండలువు నొకయెత్తు అనునట్లు వీఁడొకయెత్తు వీనిగడ్డము నొకయెత్తు చూడుఁడు బావురుపిల్లివలె నెట్లు జూచుచున్నాఁడో. మనకృష్ణునకుఁ బ్రతికక్షియై వీఁడెంతలేని సాహసములు చేయుచుండెనో వీరెఱుఁగరు ఇప్పుడేమి మనకృష్ణుఁడు రానీ వీనిభరతము పట్టింతును

కంచుకి--(ప్రవేశించి) అయ్యా! మనచిరంజీవి కృష్ణుఁడిదేవచ్చుచున్నాఁడు

వసుదేవాదులు--ఎక్కడెక్కడ

(అంతటరథారూఢుఁడై సాత్రాజితితోడను సుకుమారుల చేత కట్టఁబడిన శతధన్వితోఁడను కృష్ణుడు ప్రవేశించుచు)

ఉ॥ ప్రాకటధర్మసంచరణ • పౌరవరుల్గనుగొందు రంచు వీఁ
డేకులపాంసనుండును దు • రీహుఁడునై శతధన్వి వీనిపై
నీకులకన్యలంబలిమి • చేఁ జెఱఁబట్టుటకూడదంచు నం
బూత్కృతమాచరింపుఁడన • వ్రుంగిన మీరునుమీరుమీరునున్

వసు—(ఇంతలోవసుదేవాదుల యెదురువచ్చి) కృష్ణా ఎన్నాళ్లకు మాకంటబడితివితండ్రీ.

కృష్ణ—జననీజనకులారా! అభివాదనము- అగ్రజా! నమస్కారము.

దేవకీ-వసు-బల—చిరాయుష్మంతుఁడవైయుండుము।

దేవ—అబ్బాయి, ఈయమ్మాయిమనసత్రాజిత్తుబిడ్డగదా అమ్మ ఇటురా రథముదిమ్మ దిగా దిగుము.

కృష్ణ—అమ్మ! పాపమీకన్యంబలిమై బట్టిరథంబునఁజెట్టికొని దురాత్ముఁడగు నీశత ధన్విపోవుచుండగా నేనెదురుపడి వీనినీరథంబునఁగట్టి యిక్కడకుఁ దెచ్చితిని.

రుక్మి—నాథా! అభివందనము.

కృష్ణ---దేవీ! కుశలమా

రుక్మి—సాధునియనుగ్రహమున్న గుశలమునకేమి?

దేవ—ఎంతటిదురాత్ముఁడుఁవీడు

రుక్మి—(స్వ) ఈఁబిడ్డకేకదా నాథుఁడు మణినన్వేషింపఁబోయినది. చెల్లెలా! అదృష్ట వశమున మృత్యుముఖమునుండూడిపడితివి. సౌభాగ్యవతివికమ్మ.

వసు---దేవిగారనుగ్రహించినలోపమేమి ?

రుక్మి---(స్వగతము) ఈబ్రహ్మచారి తనవక్రతచూపించుచున్నాఁడు.

కృష్ణ---తండ్రీ! సత్రాజిత్తునకీవార్తఁదెలియఁబంపుఁడు అతఁడునాపైవేసిననిందకైయా తని శ్యమంతకపుజాడనెఱింగి తెచ్చితి. ఇందతిలోనాతనికి మణియిచ్చెదఁగాక. (ఇంతలో సత్రాజిత్తు ఆతురతతోఁ బ్రవేశించి) అయ్యా! వసుదేవా! మీకృష్ణుఁడెక్కడ?

వసు---కన్నులువిప్పిచూడుము. అతఁడేకృష్ణుఁడు. ఈనడుమకృష్ణవేషగాఁడ్రు బయలుదేరుటచే మోసపోయి నిజమైనకృష్ణుఁడెవ్వఁడైనది తెలిసికొనలేకున్నాఁడవు. కాఁబోలు.

సత్రా---కృష్ణా! నాతఁడు మాయావియైన శతధన్వుఁడెత్తికొనిపోయినాఁడట వాఁడు నీకంటఁబడలేదా?

వసు---వాఁడు మాయావియగుట యిప్పుడు తెలిసినదికాఁబోలు తొలుతనుగ్రహించునప్పటికు వాఁడే పరమసాధుఁడు ఏదైనను నెత్తికిఁ జేటులువచ్చినప్పుడుగాని తెలియదు.

కృష్ణ---అయ్యా! వాఁడు నాకంటఁబడెను. అతఁడేశతధన్వుఁడు పట్టితెచ్చితిని. అదిగో నీతనయ. ఇదిగోస్యమంతకమాణిక్యము.

సత్రా---(శతధన్వుతో) ఓరీ బంధుద్రోహి! ఎంతసాహసము చేసితివిరా అమ్మాసత్యా! ఈదుర్మార్గునివలన నెంతపరిభవము పొందితివే తల్లీ.

కృష్ణ---సత్రాజిత్తూ! నాఁడునిష్ఠురముగనన్ను నిందించితివి గాని నిజమారయవైతివి. ఇఁక జరిగిన వృత్తాంతమాకర్ణింపుము.

క॥ అడవికిఁజనిన ప్రసేనుఁ
గడపిమృగేంద్రుఁ గొనియె హరియొకండద్దానిఁ
గెడపికొని జాంబవంతుఁడు
కడకతని నెట్టోజయించి కంటిఁ నీకై॥

సత్రా---కృష్ణా! నేనపరాధిని. ఎఱుకలేనికతమున నిన్నెంతయోతూలనాడితి నానేరము క్షమింపఁబడుగాక

శా॥ క్రూరశ్రేణికిఁజిక్కి దిక్కుచెడియున్ క్రోసించునాకూర్మిక
న్యారత్నంబునుబంధులంగలిపి, ప్రాణాపాయముంబాపి, మున్
జోరగ్రస్తమునాస్యమంతకమణిన్ శోధించిసాధించితీ
కారుణ్యంబున కేమిప్రత్యుపకృతిన్ గావింపఁగాఁజాలుదున్॥

కృష్ణా! నాఁడునిన్నంతగానిందించినను నాకింతటియుపకారమొనర్చిననిన్ను నేనెంతనికొనియాడుదు. ఆహా యిదికదా మహోపకారిలక్షణము.

చ॥ ఇలనపకారికేనిర • పేక్షితులై యుపకారమీతగన్
నలుపుమరుత్తముల్ • సుగుణశాంతసమగ్రులనుగ్రహంబునన్
అలసుమనోగణాబిసుమ • దాళికిఁ దాడనకోర్చితేనెపూ
ర్ఫులనలమిచ్చెదుర్ ఘనత • రుల్ తమకొమ్మలఁగొట్టువారికేన్॥

కృష్ణా! ఇంక గతంబెల్ల మఱచి నా వేఁడికోలంగీకరింపుము.

చ॥ ఎఱుఁగక దుష్టబోధనల • కే చెవియొగ్గి మహాపరాధముల్
జఱపిన నాయవజ్ఞతకు సైఁ • చి, దయామతిఁ బంధుభావముల్
నెఱపుము నీగణించిన మణిం • దనయామణిన్ గ్రహింపుమం
దఱఁదనియింపు నాకులము • ధన్యతనుం బొనరింపు మాధవా! ॥

కృష్ణ--అయ్యా! ఇందు నాచేసిన మహోపకారమేమున్నది. నేనీ మణిని సాధించి తెచ్చినది నాపైనింద బాపికొనుటకుఁగాని నీయుపకారార్థమై కాదు కావున నీమణిని నీవయుంచికొనుము. (మణినిచ్చుచున్నాఁడు)

సత్రా--అట్లైన నా కుమారీమణిం బరిగ్రహింపక తప్పదు. వసుదేవా! మనము సంబంధము కలిపికొనుట లెస్సగదా.

వసు---నాయనా! కృష్ణా! ఈతఁడు మనసంబంధమున కెంతయు ననుకూలుఁడు. నీవింక నీసత్రాజిత్తుప్రార్థన నంగీకరించి యాతనికన్యం బరిగ్రహించి యనుగ్రహింపుము

వసం--ఈవిషయమై దేవిగారనుగ్రహింపవలయు.

రుక్మి-- (స్వగతము) ఏమి యాబ్రహ్మచారి యింతపిల్లమాలినవాఁడు. (సత్రాజితి చేయిఁబట్టుకొని) చెల్లెలా! నావలెనే నీవును నీ సౌభాగ్యము నిల్పికొనుము సర్వజగద్రక్షణుండైన యీమహానుభావుఁడు మనకిద్దఱకు నాశ్రయుఁడు కాఁడా!
(అని కృష్ణుని చేయితోఁ గలుపును)

గీ॥ మసృణమకరందరసమిదిమావిమోక
నే నుతల్లీనమైన ఛాయానుకృతిని
అల్లికొనుమీవు నిటజాతివల్లివగుచు
భువనముల సద్యశస్సుమంబులు చెలంగ॥

వసం--దేవీ! ఈమాలికామాలికలను నీయాతిథ్యమును నీకు నీవేదక్కుచు దోహదమిచ్చికాపా దరలదయా.

రుక్మి--తోటమాలివి నీవున్నావుగదా.

వసం--సత్రాజిత్కుమారుడనైన నాకు తోటమాలి పనియేమిటి. నేనిప్పుడు స్వస్తివా చకుండనయ్యెదను. «శతం వాచయంతి దేవాః» అని చెప్పుచు సంధ్యావం దనము చేయుచున్న నీలాటి స్వస్తివచనంబులతో నేను వశిష్ఠుడనైతిని.

వసు---నాయనా కృష్ణా! ఇంకనీదుష్టుల నుద్ధారణముగా శిక్షించి భూభారము కొంత తగ్గింపుము.

శత---(చేతులు జోడించి) కృష్ణా! దేవపరాధిని దుర్మోహమున నింతచేసితి నన్నింక నీవేమియొనర్చినను సంతసమున ననుభవింతుంగాక (నమస్కరించును)

శంబ---అయ్యా! ఈతనికలనే నేను జెడితి నాయపరాధము క్షమింతురుగాక దేవరే నీచరణము వేడుచున్నాను. శ్రీరాముడల్ల విభీషణునివలె నన్నునీవు రక్షింపవలయు (నమస్కరించును)

కృ---సత్రాజిత్! శరణాగతులైన వీరిం దండించుటపాడిగాదు. ఓరీ శంబరా! ఓరీ శతధన్వా! ఇంతటనైన నాబుద్ధిని మంచిమార్గమున వర్తింపుడు.

శా॥ దేవబ్రాహ్మణగోతపస్వులకు • నార్తింగూర్పకుండన్యకాం
తావారంబుల దల్లులంగనుడు • కింటుంజూపకుడస్తోకవి
ద్యావైశద్యమునన్మెలంగుడు • సురవ్యాసంగముల్మానుడీ
దైవస్త్రంపరమేని ద్రేల్చెదము • మీయగ్రారచక్రాగ్నులన్॥

శంబర శతధన్వులు--దేవా అట్లే నర్తించెదము.

కృ--అక్రూరుడా! ఈశతధన్వి బంధనుక్తుని గావించి పంపివేయుము.

(అక్రూరుడట్లు చేయుచున్నాడు)

శంబర శతధన్వులు--నమస్కరించి (నిష్క్రమింతురు)

వసు--కృష్ణా! ఎనమందఱము కృతార్థులమైతిమి. శుభములన్నియు సమకూరెను నింకేమి గావలె

కృ--మీయాశీర్వచోబలమున నన్నియుసమకూడె. మఱియు నిట్లగుఁగాక.

గీ॥ పరమసామ్రాజ్యమై వ • సుంధరరహించు
నవనిపులకెచ్చుఁగాక • ప్రజానురక్తి
ఆర్యధర్మంబులెల్లెడ • నలరుఁగాక
జయముగొనుగాక సత్క • వీశ్వరులకృతులు॥

వసుదేవ బలరామాదులు--తథాస్తు తథాస్తు. (అంతట నందఱునిష్క్రమింతురు)



సంపూర్ణము.

శుద్ధపత్రిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	11	గుడిచి.	గనిసి.
10	16	మానికపుంగ్రమునిల్వమించు.	మానికపుంజిగియుంగరంబు
11	6	తమ్ముంజంపెక.	తోడువార్వెక.
12	19	ముగమోసెను.	వెఱపొందెను.
14	17	కొండెకారులు.	కొండెకాండ్రురు.
45	14	పరిపాటింపక.	పరిభాషింపక.
46	21	సెలంగు.	వితాన.
56	18	మీనుల.	మీలను.
57	21	ఘూర్ధర.	దుర్ధర.
68	27	నెమ్మొందనస్తు.	నెమ్మిక రహింతు. [స్త్రు.
69	5	కడమునీముందలొకొక్కనిదాపు	తుదకుపేముందలోనొక్కతో
,,	19	ఇదిగో.	నింక.
72	28	గావిరక్తి.	రక్తిగాక.
73	20	గురూపిన్యైన.	గురూపుస్త్తైన.
77	2	యదన.	మెడను.
81	5	చిర.	స్థిర.
82	1	సాహసోగ్ర.	సంబాధోగ్ర,
86	4	క్యాణనంబు.	క్యాణపటిమ.
87	17	పెలుచనుర్వ్యాచక్రమల్లాడదే.	ధరణిచక్రంబెల్లనల్లాడదే.
89	6	రాజదివాణము.	రాచదివాణము.
91	10	నిచపు,	మోసపు.

శతధన్వి అను శబ్దమును శతధన్వ అని దిద్దుకొన నగును.



చంద్రికాముద్రాక్షరశాలయం
వెలకుదొరకు గ్రంథములు.

బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవి విరచితములు.

సత్యహరిశ్చంద్రీయము	...	...	రు 1	0	
బుద్ధిమతీవిలాసము				...	
సాత్రాజితీయము	...	...	0	14	
సాంధ్రశివానందలహరి	...	...	0	10	
సీటో కాలికో బొంకు	...	...	1	0	
[illegible] (చరిత్రనవల)	...	...	0	10	
చిత్రమాధవము	...	...	0	12	0

దంటు సుబ్బావధాని కవి విరచితము
కామిడీ ఆఫ్ యెర్రర్సు తెలుగు

శ్రీకృష్ణకాంతాస్వయంవరము	...	...	0	4	0

15248

శ్రీ కృష్ణ లీలాభ్యాసము

[illegible]

15232